Sri Pillalamarri Venkateswarlu:–Exacty, Sir. శాసనసభకు సంబంధించి ఏ ప్రొసీజర్ అయితే వున్నదో, అదే రీజియనల్ కమిటీకికూడా అదే వున్నది. Seven days నోటీసు యిచ్చి రీజియనల్ కమిటీని సమావేశపరచాలనేది న్యాయం. ఇప్పుడు point ఏమిటంటే—నోటీసు యివ్వకుండా సమావేశం జరిపారు. అది మనకు రికార్డ్సు ద్వారా తెలుస్తుంది. మీరు judge చేయవచ్చు. You being the participant you know better. అలాంటప్పుడు దీనిపై మనం తీసుకోవలసిన నిర్ణయం ఏమిటి; రీజియనల్ కమిటీ అప్పిలేట్ బాడియా, అని అయ్యపురెడ్డిగారు అన్నారు." Certainly I agree with you. It is not an appellate body. లీగల్‌గా, ప్రొపర్‌గా కాన్‌స్టిట్యూట్ అయిన కమిటీ యిచ్చిన రిపోర్టు మనం consider చేయగలంగాని, Supposing there is Privileges Committee or Estimates Committee and some of us who sit somewhere and report, can the Chairman or whoever be in the Chair, report it or not. Have we got that right. ప్రొపర్‌గా కాన్‌స్టిట్యూట్ కాకుండా ఒక కమిటీ తన రిపోర్టు సబ్‌మిట్ చేస్తాను అంటే దానిని మనమే విధంగా చూడాలి? Can we take it that it is a final report? ప్రొపర్‌గా పిలవ బడకుండా, నోటీసు లేకుండా కొంతమంది వచ్చి కూర్చుని మేము తీర్మానం చేశాము. అంటే Is it proper? Can we say—రీజియనల్ కమిటీ చైర్మన్ సంతకం వున్నది కాబట్టి అది బైండింగ్ అనివున్నదా, రీజియనల్ కమిటీ చేసిందే బైండింగ్ అనివున్నదా? What is a committee meeting? ప్రొపర్‌గా అందరికీ నోటీసు యివ్వాలని, సెక్రటరీ serve చేయాలని, యివన్నీ రూల్సులో వున్నవి. ఇవన్నీ జరగనిదే మీటింగు అవుతుందా? Simply because the Chairman signs, it does not mean that it is proper. చైర్మన్ sign చేస్తే అది individual report అవుతుంది. గాని, కమిటీ రిపోర్టు కాకపోవడానికి వీల్లేదు. మీరు యింకా డిస్కస్ చెయ్యాలంటే, అభ్యంతరం కావాలంటే—If you can give us some time, we will go and

bring you better authorities on this. Simply because the Chairman signs, it does not mean that it is proper. ఇంకా డిస్కస్ చేయ్యాలంటే—మీరు అథారిటీస్ చూపించమంటే మీరు మాకు కొంచెం టైము యిస్తే చూపించగలము. ఎవరైనా కోర్టుకుపోతే మన అసెంబ్లీ proceedings అన్నీ దండుగ అవుతాయి. ఇప్పటికే కోర్టుకు పోవడంవల్ల ఇటువంటి పరిస్థితికి వచ్చామో తెలుసుకున్నాము. అదే పరిస్థితి report కాకుండా ఉండాలని తమదృష్టికి తీసుకు వస్తున్నాను.

Sri Vavilala Gopal krishnayya :—Rule 128-A, which deals with Special provisions regarding regional bills, says thus : "Notwithstanding anything contained in Rules 104 to 128, the provisions hereinafter made in relation to regional bills shall apply to all such Bills ; and if any question arises whether a Bill is a regional Bill or not, the question shall to be referred to the Governor and a certificate issued by him in this behalf shall be final." Rule 97 (4) which refers to the period of notice, reads thus : The period of notice of a motion for leave to introduce, a Bill under this rule shall be seven days expiring on the day previous to the day on which the motion is made, unless the Speaker allows the motion to be made at shorter notice." అసెంబ్లీకి సంబంధించివున్న రూల్సే రీజినల్ కమిటీకికూడ సంబంధించి వుంటాయి. అందులో భేదాభిప్రాయం లేదు. క్లియర్‌గా 7 డేస్ నోటీసు యివ్వాలనేది పాయింటు. అట్లా యిచ్చారా లేదా అనేది యిప్పుడున్న విషయం. అది వారు చెబితే, క్లారిఫై అవుతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—నిన్న మీటింగు జరిగింది. అందులో సరైన నోటీసు అందలేదని కొంతమంది సభ్యులు చెప్పడంకూడ జరిగింది. డిస్కషను మీటింగు ఇరెగ్యులర్‌గా వుండవనిమాత్రం ఎవ్వరూ ప్రొటెస్ట్ చేసి, చెప్పలేదు. బిల్లుల మీద డిస్కషన్ చేసి డిస్సెంట్ నోట్స్‌కూడ వ్రాయించారు. So far as I know at yesterday's meeting, they have participated in the meeting; they have not boycotted the meeting under the plea

that notice was not given. I was present there. They have boycotted because they were not in conformity with the Bill itself.

Several members rose—

Mr. Deputy Speaker:–Listen to me. They all participated there. మీటింగు రెగ్యులర్ కాదని — రిప్రజెంట్ చేయడం జరిగింది. డిస్కషన్ జరిగింది. మీటింగు రెగ్యులర్‌గావుందని రూలింగు యిచ్చిన తరువాత, అందరూ పాల్గొన్నారు. డిస్సెంట్ నోట్ కూడ వ్రాయించడం జరిగింది. There was no such thing which was brought to notice. ఇరెగ్యులర్‌గావుంది మేము పార్టి పిటీట్ చేయడం లేదని ఎవ్వరూ అక్కడ చెప్పలేదు. That is the whole note of the day.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—7రోజుల నోటీసు లేకుండా వచ్చిందనే పాయింట్ రెయిజ్ అయిందా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— రెగ్యులర్ నోటీసు లేదని రెయిజ్ అయింది. పాయింట్ ఆఫ్ ఆర్డరు తెచ్చారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— దానికి చైర్మనుగారు ఏమి రిప్లయి యిచ్చారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—'The meeting is regular' అని యిచ్చారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— 7 రోజుల నోటీసు యివ్వాలని రూల్సులోవుంది. నోటీసు యిచ్చారా అనేదానికి చైర్మను ఏమి సమాధానం యిచ్చారు ?

Mr. Deputy Speaker :—There were many points of order raised and for every point of order.....

Sri Pillalamarri Venkateswarulu :— I request that the minutes may be gone through. Tape-recorder లో వుంటుంది

We can hear it and decide upon that. Regular notice ఇచ్చారా లేదా అనేదానికి Chairman ఏమి reply ఇచ్చారు ?

Mr. Deputy Speaker :–The point of order was brought in and he said the meeting was regular.

Sri Pillamarri Venkateswarulu :—How can he say that

Mr. Deputy Speaker : The judgment is that the meeting is regular. Afterall the ruling is to be respected.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Ruling ను respect చేస్తాము.

The Speaker's ruling will be respected and obeyed. That is why, our friends have participated in it because they have got respect, but they wanted to raise this point of legality on the floor of the House and they have raised it. We have to take this into consideration or else the whole proceedings will be declared *ultra vires.*

Sri Tenneti Viswanatham :—Do they maintain a journal of proceedings ?

Mr. Deputy Speaker :—They have.

Sri Tenneti Viswanatham :—If they have, is it recorded there that they raised the point that seven days' notice was necessary and is it also on record that the Chairman of the meeting said that there was 7 days' notice and therefore it was regular. Is it on record ?

Mr. Deputy Speaker :—It is on record. On record it was said that 3 days' notice was necessary ; sufficient notice was not given. Then they raised point of order. Ruling was given by the Chairman. The Chairman said that the meeting is regular.

Sri Tenneti Viswanatham :—What we want to know is 3 days' notice enough. When the previous meeting was adjourned *sine die*, what is the notice required?

Mr Deputy Speaker :—What I mean to say is, then I will have to call for the records and show you all the records, relating to what happened yesterday.

Sri Tenneti Viswanatham :—You need not show. You can satisfy yourself. When the point is raised, it is only proper you should see it.

Mr. Deputy Speaker :—The point was raised when I was present in the very House. I knew that the point was raised that sufficient notice was not given.

Sri Tenneti Viswanatham :—You knew that sufficient notice was not given.

Mr. Deputy Speaker :—The point was raised. My knowing that sufficient notice was not given was not the point. The point was raised by the member that sufficient notice was not given.

Sri Tenneti Viswanatham:—The point was raised and the answer was that sufficient notice was given.

Mr. Deputy Speaker :—The Chairman says that the meeting is regular. He waives that point. The Chairman has waived that point and he said the meeting was in order.

Sri Tenneti Viswanatham :—Has the Chairman the right to waive the notice ?

Mr. Deputy Speaker :—Well, that was to be challenged

Sri Tenneti Viswanatham :—It is not it. We want to know, has the question arisen; has the Chairman the right to waive the notice and dispense whith notice ?

Mr. Deputy Speaker :—The Chairman has got the authority to do within the rules. When that ruling has come that it is regular, the members participated.

Sri Tenneti Viswanatham : -- What we want to be enlightened is a piece of information. After all, we want the report of the Regional Committee. Did the Regional Committee meet under the rules after due notice ? That is the only point, If it did, whatever it reports, it is perfectly valid, whether we agree with it or not.

Mr. Deputy Speaker :—When the ruling was given that it is perfectly in order, when the Chairman has done it after looking into the pros and cons——

Sri Tenneti Viswanatham :—Not only pass rulings but also legislation and still they may be *ultra vires.*

Mr. Deputy Speaker :—Well, how can we say on this count that it is *ultra vires.*

Sri Rajagopal Naidu:—Supposing, they have not raised the point in the Regional Committee. If notice is not given as per the rules, what will be the position ?

Mr. Deputy Speaker :—Well, you may show under what section we could have authority to say that the report which is submitted is illegal.

Sri Rajagopal Naidu:—We say it is illegal and therefore we want your ruling.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇరెగ్యులర్ గా — అసెంబ్లీ మీటింగు జరుగుతుందనుకోండి. ఒక చట్టం పాస్ చేస్తాము. అది లీగల్ అని సంతకం పెట్టక పోతే ఎట్లా జరుగుతుంది ? కమిటీలు రెగ్యులర్ గా మీట్ కాకుండా రిపోర్టులయిస్తే what is the attitude the Assembly has to take ? Are we to take cognizance of such reports ? That is why, as 7 days' notice was not given or the notice that was necessary was not given the meeting was irregular and the report to us was passed in an irregular meeting When the meeting was irregular, how could we consider that report, Sri.

Sri P. V. Narasimha Rao :—Mr. Speaker, Sir, I am afraid, the discussion is being diverted into extraordinary channels. In the first place, I would like to submit to the House that the position of the Regional Committee vis-a-vis this Assembly is unique. It is not similar even to the position of the Public Accounts Committee or a Select Committee which is in its very nature elected by the House, which is a creature of this House. The Regional Committee is not a creature of this House It is a creature of a Presidential Order and it is, for all practical purposes, independent so far as its functioning goes

Now, I really fail to understand how this House after having committed a matter to the Regional Committee can go into the details and sit in judgment over any rulings given in that Committee by its own Chairman under the authority of the Presidential order and how we can do anything about reversing or confirming what was done there. We have only to consider the report of the Regional Committee as it has emerged from the Regional Committee and as it has been presented here by the Chairman. Now, we

cannot think of such situations wherein it is said that the Regional Committee or a few members meet somewhere in Abid shop, they do something and then they present a report here. These are all impossible situations which cannot be imagined. The only thing is it is said that the Regional Committee is not properly constituted. Who has to decide whether the Regional Committee is properly constituted or not ? It is not for this House to decide. It is not for the Speaker of the House to decide. It is for Regional Committee to decide. (Interruption) It is for the Regional Committee itself to decide, whether it is properly constituted or not. If members are so dispensed, they can bring a motion to say that since they feel that the Regional Committee was not competent or something, the matter may be recommitted to the Regional Committee. It is open to them to say that. Then this House can be seized of this matter, but no point of order can arise regarding what has happened in the Regional Committee. This is a very extraordinary way of dealing with this matter, Sir.

Sri Tenneti Viswanatham :—I think he has added to the extraordinariness by his vehemence which was not necessary at all.

Mr. Deputy Speaker :—No commotions.

Sri Tenneti Viswanatham :— The only question is whether we are considering the report of the Regional Committee after it was duly convened or not. If it was duly convened, it is all right. If it was not duly convened, it is for you to say whether it was duly convened or not.

Sri P. V. Narasimha Rao :–No. What I was suggesting was that it cannot come here.

Sri Tenneti Viswanatham :—What we want is the Regional Committee report. He is perfectly right in saying that it can be recommitted; if he moves we will certainly support it. But the only point is whether the meeting was properly called. Supposing, all the members of the House ait here but without notice, do you mean to say it becomes a Legislature ? It won't, although all of us sit here. Therefore. the question was raised–

Mr. Deputy Sp aker :— You please enlighten us on that point of order. whether the House has got that authority.

Sri Tenneti Viswanatham :— It is not a question of tuthority, Sir.

Mr. Deputy Speaker :— Under which Provision could we say that shat report is illegal ?

Sri Tenneti Viswanath m :— We are not upon that point

Mr. Deputy Speaker :– That point only. Mr. Rajgopal Naidu raised the same point

Sri Tenneti Viswanatham :—As I understand, the point is whether the report that has come from the Regional Committee which met after due notice and according to the rules of procedure. That is all. Whatever its report may be, it is quite welcome

Mr. Deputy Speaker :— The report comes as report. The report does not come telling whether it has met after due notice or whether they have discussed or whether there

was quorum or not The report submitted by the Chairman is a report to the House.

Sri Tennet Viswanatham :—The point raised any way here is that the meeting was not duly convened. That we have got perfect right to say. It is not sitting over judgement. When we see a report of the committee. "has the committee"; it is a legitimate question absolutely legitimate question.

(*Several hon. members rose*—)

Mr. Deputy Speaker :—No more discussion.

Sri Ramachandra Rao Deshpande (*Narayankhed*): - On a point of order. I have to submit that the very report which has been submitted is not only extraordinary but out of order also for the reason that the list given in Appendix II containing the dissenting note does not incorporate all the dissenting notes that have been given. Unless all the dissenting notes are included, the report is not full in itself and therefore is not legal. Therefore, I have to submit that I had also submitted my own minute of dissent; it is not included here. Therefore, the report is not full and legal.

Mr. Deputy Speaker :—For Appendix, the dissenting note is here.

Sri Ramachandra Rao Deshpande :—I have given my own note of dissent; that does not find a place here and therefore the whole report is illegal.

Mr. Deputy Speaker :—That has to be found out.

Sri E. Ayyapu Reddy Mr. :— Speaker, Sir, now the report has been presented. There has been no precedent at any time when we discussed the content of a report as soon as it was presented. There is absolutely no motion before the House. If any hon. member gives a motion that the report must be rejected or recommitted back again to the Regional Committee, for the reasons stated by him, all the members can discuss. Practically, the report is given to us; we have not even perused it. All the hon. Members are going on saying what happened yesterday. How are we to verify the truth of the statements made by them? We are handicapped by not knowing all those things. They can give a motion and the whole matter will be before the House. At any time previously we have not discussed the contents of a report as soon as it was presented. Therefore, there is practically no point of order to be discussed.

(*Several hon. Members rose*)

An hon. member : There are two points of order.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇటువంటిది ఇదివరకు రాలేదని ఉయ్యూరు గారు చెప్పారు. నిజమే; ఇటువంటిది ఎప్పుడూ జరగలేదు. ఇపుడే చూసుకున్నాను. కాబట్టి ఇపుడే సిగ్గులేవని చెప్పవలసి వచ్చింది. When the report is presented and it is not finally completed, then they raise the objection of propriety, contents and other things. I agree with the hon. Member, Sri Ayyapu Reddy, when he said it was never discussed. I think also it never so happend like this.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— మనం రాజకీయ కమిటీ రిపోర్టును discuss చేయడం లేదు. డిస్కస్ చేయడానికి కాదు కదా యిది. Proper గా

report present అయినదా, లేదా అనేది మాత్రమే మనం చూసేది. ఈ రిపోర్ట్ సరైనది కాదని objections తీసుకుంటున్నాము. There is no question of discussing the report. Properly constituted body కాదని ఎవరు అన్నారు. రీజినల్ కమిటీ authorityని ఎవరూ question చేయడం లేదు. Question చేసేది మీటింగ్ సరిగా సక్రమంగా జరగలేదు అని. If you contest that please do it. మాకు తెలిసింది సరిగ్గా జరగలేదని. ఛేర్మన్ రూలింగ్ ఇచ్చారు కదా అంటే properగా జరిగిన మీటింగ్ అయితే House consider చేయాలి; లేకపోతే House consider చేయదు. The House has got the report. We should not consider the report which has not gone through the Regional Committee in a proper manner. అది proper meeting కాదని contest చేస్తున్నాము. Proper meeting అవునా కాదా అనేదే మనముందున్న question.

Sri Ramachandra Rao Deshpande :— Now it has been said that we are discussing the very contents of the report. I may submit that we are not discussing the contents of the report but we are only going to say that it has not a report at all which does not include all the things that should have been there, because even a minute of dissent that was given is not included. Therefore, the report is not adequate and is not full and legal. Therefore, it is not a report let alone the discussion on the merits.

Mr. Deputy Speaker :—But I shall call for the papers just to see whether the other dissenting note of yours is there.

Sri P. V. Narasimha Rao :—The matter is very simple. Certain procedure was followed at the meeting of the Regional Committee. Now, the question here is, whether we can go into the validity of that procedure because one

can lead to another. This is only a thin end of the wedgel If you start with notice today, tomorrow it will go to any number of matters included in the Agenda or not included in the Agenda. So, this is a fundamental matter on which you have to give a ruling and the ruling has to be whether after the report is received we can go into the details of the rulings given or the procedure adopted at the Regiona. Committee.

Mr. Deputy Speaker :— Mr Rajgopal Naidu, the ruling that you require was whether the Regional Committee report is illegal inasmuch as it was not given due notice and therefore it should be illegal. I should say that there is no rule with us on which we could rely on ourselves to sit in judgment over what the Regional Committee has formed or constituted a report for itself. So, your point of order is ruled out. As regards Mr. Deshpande's point of order, I will call for the papers and look into them and of course when the report will be taken up for discussion, if you feel that your dissenting note is not there, you can also draw the attention of the House...

Sri Tenneti Viswanatham :—By that time, it may be circulated.

Mr. Deputy Speaker :—I will call for the papers.

Sri Tenneti Viswanatham :—The point is it is not included, in the report now presented.

Mr. Deputy Speaker :—Here is, the dissenting note. It says : "The following members do hereby reserve their rig ıt .." Mr. Deshpande's signature is not to be seen here.

(*Several hon. Members rose...*)

Sri Ramachandra Rao Deshpande :— I have given a separate minute of dissent.

Mr. Deputy Speaker :—From the papers I find it is not there.

(*Sri Ramachandra Rao Deshpande rose...*)

Mr. Deputy Speaker :—From the papers I have, your paper is not there. So, your point of order is ruled out. (Interruption: Please see the papers). After looking into the papers. I am saying this, I have seen the papers and his paper is not found there.

(*Sri Rajagopala Naidu rose...*)

Mr. Deputy Speaker :—Welll he will have to find out why his paper is not there, whether he has withdrawn it. How can I say what happened then ?

Sri Pillalamarri Venkateswarlu:–When the hon. Member is saying that he has given his minute of dissent, simply because it does not happen to be there, how can you say he has not given it. When the hon. Member is saying that he has submitted his minute of dissent, can you say, simply because it does not happen to be there, he has not given it. He says he has given it. What is this ?

Mr. Deputy Speaker :— I have already said what I have to say. I have called for the papers and I have found that his paper is not there. Therefore, it is no point of order.

(*Interruptions*)

Sri Pillalamarri Venkateswarlu :—It is not his fault.

(*Several hon. Members rose*)

Sri P. Rajagopal Naidu :—There are two things.

శ్రీ సి. వాసుదేవరెడ్డి (హసన్‌పర్తి) :— అధ్యక్షా, నేను minute of dissent యివ్వనిదే నా పేరు ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు refer చేయండి. చూస్తాను. (Pause) శ్రీ సి. వి. రెడ్డి పేరుంది. ఇక్కడ ఏమి ఉందో అదే చదివాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— శ్రీ సి. వి. రెడ్డి అంటే సి. విఠల్ రెడ్డి.

శ్రీమతి ఎ. కమలాదేవి :—సి. వాసుదేవరెడ్డి కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— లేదు. నేను చూశాను. ఇక్కడ పేపరులో సి. వి. రెడ్డి అని ఉంది.

Sri Pillalamarri Venkataswarlu :— You can find out whether it is his signature or not. What is this? When the Member says he has not signed it, how can you say his name is there?

Dr. M. Chenna Reddy :— To that extent, it can be correctcd: C. V. Reddy has been taken as Vasudeva Reddy. It may be corrected, Sir.

Sri P. Rajgopala Naidu :–Sri Ramachandra Rao Deshpande has stated that he has given a notice of dissent, and his statement has been corroborated by Smt. Kamala Devi. There is corroboration also. That is one thing. The second thing is, Sri Vasudeva Reddy says categorically here on the floor of this House that he has not given any dissent,

whereas his name appears in the report. These are two things which the hon. Speaker has to note.

Mr. Deputy Speaker :— I have taken note that the name of Sri Vasudeva Reddy is there amongst the names of those who gave the dissenting note and that Sri Deshpande's minute of dissent is not there. I cannot sit in judgment and say why the paper is not there. He may have withdrawn later or...

Sri P. Rajgopala Naidu:—How can you say that, Sir?

Sri M. Ramgopala Reddy :— The Law Minister has suggested a very simple thing. I want to suggest a simpler way. The only thing is that let the Regional Committee give 7 days' notice and let it call for a proper meeting and we will pass all these things. They have got a majority and they can pass it. Why not we then follow proper procedure ? Any little flaw will result in writ petitions before the High Court, and any view expressed by the High Court may be a sort of a reflection on the Assembly itself. Already we have been put to a lot of inconvenience after the judgment of the High Court. That is why I say that the proper course, the simpler course is to give seven days notice and then convene the Regional Committee meeting and pass this Bill. If Government desire to pass this Bill (Amending Bill), let them call for a Special Assembly Session and we shall sit and pass the Bill.

Sri Ramachandra Rao Deshpande :—It is very strange: here is a hon. Member who says that he has not signed the

note of dissent presented and yet his name appears in the note of dissent. I am here saying that I have submitted a note of dissent and it does not appear in the file. cannot be taken to fault if the note I have submitted does not appear here. Therefore, I want to know from the Chair whether it is a report at all.

Mr. Deputy Speaker :-- That is your contention. I have just gone through the papers and your note is not there. I have asked the office : they say they have not received. As to what has happened and how it does not appear, I cannot say. I cannot question anybody's integrity- either yours or of the office people.

Sri Tenneti Viswanatham :—May I submit that when a member says that he has given the note it is the duty of the office to find it out rather than saying "what can I do ?".

Mr. Deputy Speaker : -The office brought before me the papers and it is not there.

Sri Tenneti Viswanatham :—They must have it; they must produce it.

Sri A. Venkateswara Rao :—I have seen it.

Mr. Deputy Speaker :-He might have had the intention to give but if he has not submitted it actually, what can we do ?

శ్రీ కె. యల్. నరసింహారావు :—మీరు సభ్యులకు అంత అమర్యాదకరంగా చెప్పడం బాగా లేదు.

Mr. Deputy Speaker :—అట్లా అనుకోవద్దు. In the heat of walk-out, the paper might not have been submitted.

Sri Ramachandra Rao Deshpande :—Not only was it written: but it was shown and it was submitted to the Chair. The office staff is there; there records are there.

Sri P. Rajgapal Naidu :— Yesterday, one thing has happend...

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— చైర్మన్ గారి files చూడమనండి. గౌ. సభ్యుడు చైర్మన్ గారికిచ్చిన నోటీసు కాబట్టి వారిని అడగండి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—వెంకటేశ్వర రావుగారు complaint చేసినారు. మొన్న amendments యిచ్చినాను అని రాలేదని. అప్పుడే మున్నారంటే amendments యివ్వలేదన్నారు 'ఫస్టులో'. రెండు మూడు సార్లు చెప్పినతరువాత చేతికిచ్చే దొరికినాయి. ఆఫీసులో amendments రాలేదంటే మా గతి ఏమిటి ? You have to protect the members from this sort of mismanagement in the office.

Mr. Deputy Speaker :— Mr. Hayagrivachary, would you say whether you have received any dissenting note from Sri Ramachandra Rao Deshpande ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఏవైతే note of dissent వచ్చినవో అవి తీసుకొనివెళ్ళి చక్కగా అసిస్టెంటు సెక్రటరీ నరసింహంగారికి యిచ్చాను. నా చేతికిమాత్రం note of dissent ఏమీ రాలేదు. ఆ తరువాత మిగతా సంతకాలుతప్ప అంతకంటే ఏమీ తెలియదు.

Mr. Deputy Speaker :- Then as regards the name of Sri C. V. Reddy, if it is not Vasudeva Reddy, we shall get it corrected.

(Pause).

Mr. Deputy Speaker :—I am to announce the House that amendments will be received upto 5 P. M. on 11th

July 1964 for the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill. 1964 and the Andhra Pradesh Gram Panchayats (Ameudment) Bill, 1964,— as reported by the Regional Committee.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :—ఇవ్వాళే amendments యివ్వాలంటే ఎట్లా ? ఎల్లుండి పొద్దుట యిస్తాం.

శ్రీమతి ఎ. కమలాదేవి :—సాయంత్రం సెషనుంది. ఎప్పుడు తీసుకుని వ్రాయాలి. మధ్యాహ్నం ఇంటికిపోయే అవకాశం లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—నాలుగు గంటలకు సెషను. ఒంటిగంట ముప్పావుకి మంత్రిగారు భోజనం పెడతారు. తినేదెప్పుడు ? వ్రాసేది ఎప్పుడు ? రేపు ఆదివారం ఎట్లా ఇస్తాం ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆఫీసులో యివ్వండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఎల్లుండి వరకు సైము ఇవ్వండి.

Mr. Deputy Speaker :—Day after tomorrow, you are going to discuss the Bill.

Sri Tenneti Viswanatham:— Why do you bring the Bill in a hurry ? I may tell the House the Government has got a majority. Let it give time. It can pass it any time. Let the report be presented today. We have now got sessicns till the evening. Tomorrow is Sunday. It is not proper to ask for the amendments to be submitted tomorrow.

(*Mr. Speaker in the Chair*).

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— Amendments సాయంత్రం లోపల యివ్వాలన్నారు. సాయంత్రం అసెంబ్లీ మీటింగు ఉంది. రేపు ఆదివారం. అందుచేత మేము అడిగింది సోమవారం మధ్యాహ్నంవరకు సైము అడిగాము. ఆదివారం రోజే మీటింగు ఉంది.

Mr. Speaker :—I do not mind giving time till 5 P. M. tomorrow evening.

Sri Tenneti Viswanatham :—Our office will be working. They say they are busy otherwise. మాకు పైపిట్టలు లేరు, పార్టీ హాండు పైటర్లు లేరు. ఒక్కొక్క కాగితం మీకు పంపించాలంటే చాలా కష్టంగా ఉంటున్నది. రేపు ఆదివారం. Betterment levy మీటింగు ఉన్నది.

Mr. Speaker :—We will be taking up the Bill at 9.30 or 10 A. M day after tomorrow. By that time the amendments must be before the House. If you give them before 5 P. M. tomorrow, we will get them all ready by day after tomorrow. You have to give some time for the office to prepare all these things.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— Difficulty ఏమీ లేదు. మాకు ఏమీ పైపు ఇవ్వనట్లే, It is as good as not giving us time. సాయంత్రం వరకు ఇక్కడే కూర్చుంటాము. ఇది suddenగా వచ్చిన amendment.

మిస్టర్ స్పీకర్ :—ఈ రోజు 5 గంటలలోపల కాకుండా రేపు 5 గంటల లోపల ఇవ్వండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఇవాళ 5 గంటల కన్న రేపు నయమే అనుకోండి.

Mr. Speaker :—The office too has got some practica difficulties. If you give the amendments day after tomorrow there will not be time for them to prepare the amendments and circulate them.

(Sri Vanka Satyanarayana stood up).

Mr. Speaker :—Please hear me.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, మా ఇబ్బందులను తమరు దృష్టిలోకి తీసుకోవాలని కోరుతున్నాను. రీజినల్ కమిటీలో ఆ మెండుమెంటును తీసుకొని

వచ్చారు. ఇటువంటి అమెండుమెంటు తీసుకొని వస్తారనుకొంటే Business Advisory Committeeలో ఇంకొకరోజు పొడిగించడానికి మా వాళ్ళు fight చేసే వారు. వారు ప్రధానమైన అమెండుమెంటును తీసుకొనివస్తే మాకు time ఇవ్వకుండా రేపు సాయంత్రంవరకు అమెండుమెంట్సుకు time ఇస్తే ఎట్లా అధ్యక్షా, మా ఇబ్బందులను తమరు శాకపోతే— గవర్నమెంటుమీద మాకు నమ్మకము లేదు. తమరయినా చూడకుండా రేపు 5 గంటలలోపల ఇవ్వమని అంటే ఎట్లా ఇస్తామో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :—మీ ఇబ్బందులను చూడవలసినదే. At the same time, you must also look to the difficulties of the office. They are working throughout the night every day. They are over-worked.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, రీజినల్ కమిటీకి పెద్ద అమెండుమెంటు వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :—రేపు సాయంత్రము 5 గంటలకు ఇవ్వండి.

శ్రీ వి. సత్యనారాయణ :—ఇంకొకరోజు extend చేసుకోవచ్చుకదా, అధ్యక్షా.

Mr. Speaker :—Business Advisory Committee has not agreed for extending.

(Pause)

Till 5.00 P. M. tomorrow evening... for receipt of amendments.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Point of submission మేము ఒక resolution ఇచ్చాము. అది మీ ముందు వున్నది. మేము resolution యిచ్చినతరువాత గవర్నమెంటు అమెండుమెంటు ఇచ్చినది. మా resolutionని allow చేసేటట్లయితే ఇంకొకరోజు కూర్చోవలసి వుంటుంది. ఇది చాల important amendment. కొత్తబిల్లును అమెండుమెంటు రూపములో circum-

షత్తు అమెండు మెంటు బిల్లుగురించి కీజినల్ కమిటీ రిపోర్టు మనకు వచ్చింది. Substantial గా మార్చడానికి ఒక అమెండు మెంటు తీసుకొని వచ్చారు. అందులో High Court తీర్పును అనుసరించి ఇంతకుముందు ఎన్నికలలో గెలిచిన పంచాయతీ సమితి ప్రెసిడెంట్సు అనేవారు ఆఫీసులో వున్నారా లేక లేరా ? Standing Committees ఎన్నుకోవచ్చును. ఎన్నుకోకూడదు అనే విషయము ప్రభుత్వము ఏమైన ఆర్డర్సు జారీ చేసినదా అనేది చాల మందిని కలవరపరుస్తున్న విషయము వారు యధాప్రకారము office assume చేసి పనిచేస్తున్నారు అంటే High Court order effect ఏమి అనేది స్పష్టీకరణ చేయాలనికోరుతున్నాను.

Mr. Speaker :—Members want to know whether, after the High Court's decision, any instructions have been issued to the concerned officers. That is what they want to know.

Sri M. N. Lakshminarsiah :—Regarding what ?

Mr. Speaker :—As a result of the High Court judgment, they have become defunct: all the elections which have taken place are held to be invalid. That means some of the Panchayat Samithi Presidents who have taken charge —they cannot be in office; they cannot function, till actually this Act is amended. What is their position ? They want to know.

శ్రీ యమ్. యన్. లక్ష్మీనరసయ్య :—Present position ఇప్పుడు మేము instructions ఇవ్వవలసిన అవసరములేదు. కోర్టుఆర్డరు వారికి తెలుసు. B. D. O అయినా, కలెక్టరు అయినా గవర్నమెంటు అయినా కోర్టు ఆర్డర్సును implement చేయాలి. కోర్టు ఆర్డర్సు ప్రకారము నడవాలని వారికి తెలుసు. Special instructions ఇవ్వవలసిన అవసరము ఏమివుంది అధ్యక్షా ?

Sri K. Govindarao :—That is an impossible situation.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అధ్యక్షా, ఇది అడగడానికి కారణము పత్రికలో పడింది. మినిష్టరుగారు మేము instructions ఇచ్చాము అనిచెప్పి పత్రికల్లో పడినది. ఏమి instructions ఇచ్చారనే ప్రశ్న తప్ప మరేమీ కాదు.

శ్రీ యం. యన్. లక్ష్మీనరసయ్య :— నేను ఎవ్వరికి చెప్పలేదు. ఎక్కడ పడివదో ఏమో నాకు తెలియదు.

శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య :—Law Minister గారు B.D.O లు స్వాధీనపర్చుకోవాలని instructions ఇచ్చారు. అని ఆంధ్రపత్రికలో పడినది. కనుక వారు defunct అయిపోయారు. ఇప్పుడు చర్చిస్తున్నారు అదోమయ పరిస్థితిలో అక్కడ పెట్టి అవతల హైకోర్టు జడ్జిమెంటు, ఇవాళ అధికార పూర్వకమైన మంత్రిగారిహక్కు ఏమీలేదు. Law Minister గారు...చెల్లపు కనుక BDOsకి అధికారము ఇచ్చామని చెబుతున్నారు. అక్కడ వారికి ఏమీ అధికారము లేకుండా సంతకాలు చేస్తున్నారు. అదోమయ పరిస్థితిలో వుండాలా లేక ఇది దారికి పెడతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, B.D.Os ఏదో ఉత్తర్వులు ఇచ్చారని అన్నారు. నేను ఎవ్వరికి చెప్పలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆంధ్రపత్రికలో వచ్చినది.

శ్రీ పి. వి. నరసింహారావు :—నేను ఎవ్వరికి చెప్పలేదు. ఉత్తర్వులు ఇవ్వడము అనే సమస్య ఉద్భవించనే లేదు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, Standing Committeesకి dates పెట్టారు

Mr. Speaker :—Now we shall take up the Andhra Pradesh Municipalities Bill.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Rule 95 క్రింద మా resolution ఏమి అయినది అధ్యక్షా?

Mr. Speaker : I will announce it to the House either during the course of the day or day after tomorrow.

Sri Pillalamarri Venkateswarlu :—The Business Advisory Committee...

Mr. Speaker :—No Business Advisory Committee, We are dispersing on the 14th. You want the Business Advisory Committee to be held.

GOVERNMENT BILL

The Andhra Pradesh Municipalities Bill, 1964

Clause 10

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట) :—అధ్యక్షా, ఈ ప్లాను గురించి మొన్ననే ప్రభుత్వానికి స్పష్టంగా తెలియ పరచడం జరిగింది. ప్రభుత్వం ఈ క్లాజు ద్వారా ఒక్క మునిసిపాలటీలకే గాక అసలు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అయిన ప్రొవిజన్‌ను తీసుకురావటం జరుగుతున్నది. డిక్టేటోరియల్ పవర్స్ గవర్న మెంటు తీసుకొని వార్డ్సు తమ ఇష్టంవచ్చినట్లుగా ప్రకటించటానికి ఈ క్లాజు ద్వారా అవకాశం తీసుకొంటున్నది. గతంలో చేసిన తప్పులనే తిరిగి చేయటానికి ఈ క్లాజు ద్వారా అధికారం తీసుకొంటున్నారు. వార్డ్సు విభజన సందర్భంలో "divide the municipality on the basis of population as at the last census" అన్నారు. మేము కోరేది చిన్నకోరిక. దీనిని ఎందుకు అంగీకరించరో మాకు అర్థం కావటం లేదు. పంచాయితీ చట్టం సందర్భంలో ఇదే కోర్కెను అంగీకరించటం జరిగింది. ఈక్వల్ నెంబర్ ఆఫ్ ఓటర్స్‌గల కాన్‌స్టిట్యూయన్సీస్ ఏర్పాటు చేయటం సరైన పద్ధతి అని ఆలా కోరుతున్నాము. మంత్రిగారు మొన్న మాట్లాడుతూ పంచాయితీ ఎన్నిక చట్టంలో ఏమి వ్రాశారో నాకు తెలియదని చెప్పారు. అక్కడకూడా పదియవ సెక్షనే. అక్కడ "For the purpose of electing members to a Gram Panchayat the Commissioner shall subject to such rules as may be prescribed divide the village according to the number of voters" అని వ్రాయటం జరిగింది. Equal number of votes అనే పద్ధతిమీద కాన్‌స్టిట్యుయన్సీస్ డిసైడ్ చేయాలి. అదనంగా ఎలక్ట్రల్ రోల్ లో చేరిన వారిని ఎక్కడున్నాసరే చివర కాన్‌స్టిట్యుయన్సీలో నమోదు చేయాలనే కోరిక పంచాయితి చట్టంలో అంగీకరించబడింది. మరి ఇక్కడ ఎందుకు ఒప్పుకోకడములేదో, దీనిలో ప్రభుత్వం ఉద్దేశ మేమిటో తెలియటంలేదు. ఇక రెండవ పాయింట్ Sub Clause (2) states :—

"The wards referred to in clause (b) of sub-section (1) shall return. in addition to the councillors for such reserved seats, such number of councillors, whether one or more, as may be notified by the Government in the Andhra Pradesh Gazette, for non-reserved seats. Each of the other wards shall return such number of councillors

whether one or more, as may be notified by the Government.....',

అంటే ఒక కాన్‌స్టిట్యూయన్సీకి ముగ్గురో, నలుగురో ఎంతమందో స్పెసిఫై చేయకుండా ఎంతమందిని బడితే అంతమందిని ఆ వార్డునుండి నిలబెట్టే ఖద్దతిని ప్రవేశపెడుతున్నారు. రిజర్వ్ సీట్స్‌కు నాన్ రిజర్వ్‌డ్ సీట్స్ జోడించి పెడుతున్నారు. వార్డ్సును తమ ఇష్టంవచ్చినట్లు విభజించటానికి అధికారం తీసుకొంటున్నారు. అది అన్యాయం, తప్పు కనుక ప్రభుత్వం దీనిని పునరాలోచించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షులు, పదవ క్లాజుకు సంబంధించినంత వరకు లోపంగా ఉన్నదని స్పష్టంగా చెప్పబడుతున్నది. మొన్న ఇక్కడ మాట్లాడినప్పుడు చైర్మన్ ఎన్నిక సందర్భంలో ఓటర్స్ ఎవరెవరో మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఆ స్పష్టత బాగానే వుంది. ఎక్స్ ఆఫిషియో మెంబర్స్, ఆల్డర్‌మెన్ పార్టిసిపేట్ చేయరు. ఆనేమాట స్పష్టంగా చెబుతూ అది చట్టంలో స్పష్టంగా వుందని నొక్కి వక్కాణించారు. అయినప్పటికీ వారు ఇవాళ ఎమెండ్‌మెంట్ తీసుకు వచ్చారు. అందువల్ల అది ఆ నాడు సక్రమం కాదని ఖచ్చితంగా కన్పిస్తున్నది. మొన్న పంచాయితి చట్టం పాస్ చేసినప్పుడు ఒక విధానం అవలంబించి తరువాత ఇదే ఎసెంబ్లీలో మరోవిధానం — అక్రమ విధానం ప్రవేశపెడితే అది ఈ మహాసభను కించపరచటం తప్ప మరొకటికాదు. ఇష్టం వచ్చినట్లుగా వార్డ్సును స్పష్టించటం స్పష్టంగా, ప్రత్యక్షంగా కన్పిస్తోంది. విజయవాడలో, ఏలూరులో, రాజమండ్రిలో వున్న అనుభవం చూసుకొంటే, ఒక వార్డులో వేయిమంది ఓటర్లు, మరో వార్డులో నాలుగువేలమంది ఓటర్లు వున్న అనుభవం చూసుకొన్నప్పుడు, ప్రభుత్వదృష్టికి తీసుకు వచ్చిన వారిని కూడ గమనిస్తే సమాన ఓటర్స్‌లో వార్డ్సు వుండాలి ఎక్కడయినా హెచ్చు తగ్గులు వుంటే అవి చివరివార్డు వుండాలని చెప్పాను. అది ఇదివరకు అవలంబించిన పద్ధతి. అదేవిధంగా ఈ ఎమెండ్‌మెంట్‌ను కూడ అంగీకరిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—అధ్యక్షులు, వార్డ్సు విభజనకు సంబంధించి జనరల్ డిబేట్‌లో చెప్పటం జరిగింది. దానికి ఇదివరకే సమాధానం చెప్పాను. వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ నాకు పంచాయితి యాక్టులో ఏమి వున్నది. తెలియదన్నట్లు చెప్పినట్లుగా చెప్పారు. నేను నిన్న మాట్లాడుతూ చెప్పింది వార్డ్సు గురించి కాదు. ఎన్నికల కార్యక్రమంలో మార్కింగ్ పిట్టంగ సంబంధించి పంచాయితీ చట్టంలో వున్న దానిని ఎందుకు పెట్టకూడదని వారు చెబితే ఇక్కడ మార్కింగ్ పిట్టం ఎలా వున్నదో నాకు తెలియదని చెప్పాను కాని వార్డ్సు గురించి నేనేమీ

మాట్లాడలేదని అనుకొంటున్నాను. ఏమైనా వార్డుల విభజన విషయంలో పంచాయితికి దీనికి తేడావుంది. మన అనుభవంలో చూచిన గౌరవసభ్యులు కోరేది సమంజసంగా లేదని అనుకొంటున్నాను. అన్ని విషయాలు ఆలోచించిన తరువాతనే ఈపద్ధతి బాగుంటుందని పెట్టటం జరిగింది కనుక గౌరవసభ్యులు ఇచ్చిన ఎమెండ్ మెంట్ అంగీకరించటంలేదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—The question is :

"For sub-clause (1) of Clause 10 substitute the following :

"For the purpose of electing members to the council of a municipality it shall be divided according to the number of voters into as many wards as there are seats, determined under section 5, allotting not more than one seat for each ward having the same number of voters except the last one ward'."

The amendment was declared negatived.

S. i A. Venkateswara Rao :—I demand a division.

The House then divided.

Noes...78 Ayes ...42

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"For sub-clause (1) (a) of clause 10 substitute the following :

'(a) Divide the municipality into wards having equal numbers of voter.

Provided that the extra voters are added to the last ward'."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"For sub-clause (1) (a) of clause 10, substitute the following :

1. "Divide the municipality into wards on the basis of population according to the last decennial census.

2. The number of wards shall be arrived at by dividing the total population by the sanctioned strength as under section 5 of the Act ignoring fractions of a thousand.

3. The division shall be made so as to normally include within all the wards an equal number of voters; provided however the variation not exceeding 10% of the normal Mumber'."

The amendment was deelared negatived.

Sri Pillamarri Venkateswarlu :—I demand a division.

The House then divided.

Noes 80. Ayes 44.

The amendment was negatived.

Mr. Speaker .—The question is :

"In sub-clause (1) (a) of cla'use 10 after the word into' insert the word 'equal'.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"In the first proviso to sub-clause (1) (a) of clause 10 for the words 'on the basis of population··· such division' substitute the words 'on the basis of votes enlisted in the municipality succeeding such division."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"In the second proviso to sub-clause (1) (a) of clause 10 delete the words 'or wards as the Government may direct'."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"Add the following at the end of sub-clause (1) (a) of

clause 10:

'With almost equal number of voters in each ward'."

The amendment was negatived.

Mr. Speaker :—The question is:

"Delete the sub-clause (2) of clause 10."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"For sub-clause (2) of clause 10 substitute the following :

'Every ward shall return one councillor whether reserved or otherwise.'

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"Delete sub-clause (4) of clause 10."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That clause 10 do stand part of the Bill."

The motion was declaned adopted.

Sri P. Venkateswarlu :—I demand a division.

The House then divided.

Ayes 84. Noes 44.

The motion was adopted. Clause 10 was added to the Bill.

CLAUSE 11.

Sri A. Venkateswara Rao :—Sri, I beg to move :

"In sub-clause (3) of clause 11 insert the word 'equal' before the word 'ward'."

Mr. Speaker :—Amendment moved.

Sri A. Venkateswara Rao :—Sri, I beg to move :

"Add the following as new sub-clause (6-A) of clause 11 :

'No person shall vote at an election under this Act in more than one ward or more than once in the same ward and if he does so, all his votes shall be invalid'."

Mr. Speaker :—Amendment moved.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— అధ్యక్షా, మనయొక్క ఉద్దేశం స్పష్టంగా కన్పిస్తున్నదండి. ఎక్కడో ఆ ఒక్కడో వార్డులో ఇక్కడ వార్డులో పోటీచేయకుండా చొంగ ఓట్లు వేయడానికి వీలులేకుండా ఉంటుంది. అదే కాకుండా ఒక వార్డులోనే రకరకాలుగా వచ్చి ఏదో ఆడవేషం వేసుకొని, మగవేషం వేసుకుని, ఈ నాడు అనేక వేషాలు ఎక్కువఅవుతున్నాయి కనుక ఒకే వార్డులో రెండుసార్లు ఓట్ చేయకుండాను, ఒక వార్డులోను మరొక వార్డులోనుకూడా ఓటర్ గాఉండి ఓట్ చేయకుండాను నిర్ణయం చేయడానికి అవకాశం ఉంది. పంచాయితీ బిల్లులోకూడ ఈ అవకాశాన్ని ఏర్పాటు చేశారు. ఒక వ్యక్తి 2 వార్డులలో ఓట్ చేయకూడదు అని ఒకే వార్డులో రెండు దఫాలుగా ఓటు చేయకూడదని, ఆ విధంగా చేసినట్లయితే ఆయన ఇచ్చినటువంటి ఓట్లు అన్నీకూడ ఇన్ వాలిడ్ అవుతాయని పంచాయతి ఆక్టులో స్పష్టం చేశారు. అదే విధంగా ఆ క్లాజ్ అసెంబ్లీలో ఇక్కడ పాస్ చేసినని గవర్నమెంటు తీసుకొచ్చి పెట్టినది, ఆ క్లాజును ఇక్కడ తీసుకొచ్చి పెట్టాము సౌలభ్యంకోసం. అందుచేత దీనిని అంగీకరించడంలో ఏమీ ఇబ్బంది లేదు. అందువల్ల అంగీకరిస్తారని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— ఇందులో నేనుకూడ ఎమెండ్ మెంటు ఇచ్చాను అనుకోండి. ఈక్వల్ నెంబర్ ఆఫ్ ఓటర్స్ అనేది ఒకటి. రెండవది ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఎసెంబ్లీ కాన్స్టిట్యుయన్సీ రోల్సులో పేరు ఉంటే తప్ప మునిసిపాలిటీలో ఉండడానికి వీలులేదనేది ఇందులో కన్పిస్తున్నది. ఒకవేళ ఎసెంబ్లీ రోల్సులోకనుక అతని పేరులేక మునిసిపాలిటీ రోల్ లోనికనుక అతనిపేరు ఎలక్ట్రల్ రోల్సులో ఎక్కించుకోవడానికి వీలులేనటువంటి పరిస్థితులు దీనివల్ల కల్పించారు. No other person shall be entitled to be included in such a roll except one who is in the Assembly Electoral Rolls అనిచెప్పి క్లాజ్ 11లో రాయడం జరిగింది. అదిమాత్రం అన్యాయం అవుతుంది. ఏదో ఎలెక్ట్రల్ రోల్సులో మిస్ అయినప్పటికిని లేపు మళ్ళీ తిరిగి ఎన్ లిస్టు

చేయడానికి అవకాశం కల్పిస్తున్నారుకాబట్టి అది ఉండికుండా చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఆధ్యక్షా, ఈ క్లాజ్‌లో మరో ప్రమాదం కూడ ఉంది పంచాయతీ ఎలెక్షన్లు మునిసిపల్ ఎలెక్షన్‌లుమధ్య చాల గడువు ఉంటుంది. ఎక్కువ టైమ్ ఉంటుంది. అంగువల్ల చుట్టుపట్ల ఉన్న గ్రామాలలో ఉన్నవాళ్ళనుకూడ ఈ మునిసిపల్ వీరియాస్‌లో ఓటర్సుగా తాత్కాలికంగా ఎలెక్షన్ పర్పసెస్‌కోసమని ఓటర్సుగా చేర్చుకొనేటటువంటి ప్రమాదం ఉంది. అంగువల్ల ఎసంబ్లి ఎలెక్టరల్ రోల్‌లో ఒక గ్రామ పంచాయతీ వీరియాలో ఉన్నటువంటి వాళ్ళను మళ్ళీ తిరిగి దీనిలో ఓటర్లుగా చేర్చకుండా ఉండే విధంగా ప్రొహిబిట్ చేస్తూకూడ ఒక ప్రొవిజన్ ఉండవలసిన అవసరం ఉంది. లేకపోయినట్లయితే అవన్నీ కూడ ఈ ఎలెక్షన్‌ను ఇన్‌ఫ్లుయన్సు చేయడానికి అవకాశం ఉంటుంది కనుక దానిని ఏర్పాటుచేయాలని సూచిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య .— ఆధ్యక్షా, ఇప్పుడు ఎలెక్టర్ల రోల్‌ను గురించి తీవ్రంగా ఆలోచనచేయడం జరిగింది. ఇప్పుడు దీనిలో పెట్టినటువంటి ఉద్దేశం కూడ గౌ. సభ్యులకుకూడ బాగా అనుభవంలో ఉన్నదనుకుంటాను నేను. ఎందువల్ల నంటే పురపాలకసంఘాల ఎన్నికలు జరిగేటప్పుడు, మన ఎమ్. ఎల్. ఎ.ల ఎలెక్షన్‌లో ఉన్నటువంటి ఎలెక్టర్ల రోల్స్ ప్రకారం ఎలెక్షన్స్ జరుగుతున్నప్పుడు, వాటిని వైఫర్ కేషన్ చేసినప్పుడుకాని వార్డ్సులో డిఫికల్టీస్ రావడం దానిలో కొన్ని ప్రమాదాలు రావడం కొన్ని ఇబ్బందులు జరుగుతూనే వచ్చినవి. ఇది సెపరేట్‌గా ఎలెక్టర్ల రోల్ చేసినట్లయితే ఎక్కువ ఉపయోగం ఉంటుందని ఆ ఉద్దేశంలో పెట్టడం జరిగింది కాబట్టి దీనిని అంగీకరించడానికి వీలులేదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—The question is :

"In sub-clause (3) of clause 11 insert the word 'equal' before the word 'ward'."

The amendment was negatived.

Mr. Speaker :—The question is:

"Add the following as new sub-clause (6-A) of clause 11 :

'No person shall vote at an election under this Act in more than one ward or more than once in the same ward and if he does so, all his votes shall be invalid'."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That Clauses 11 do stand part of the Bill."

The motion was adopted. Clause 11 was added to the Bill.

CLAUSES 12 and 13.

Mr. Speaker :—There are no amendments to clauses 12 & 13. The question is :

"That Clauses 12 and 13 do stand part of the Bill."

The motion was adopted. Clauses 12 and 13 were added to the Bill.

CLAUSE 14.

Sri A. Venkateswara Rao :—Sri I beg to move :

"Delete the second proviso in clause 14."

Mr. Speaker :—Amendment moved.

Sri A. Venkateswara Rao :—Sri, I beg to move :

"In clause 14 after the word 'profit' insert the words 'or having subsisting contract'."

Mr. Speaker :—Amendment moved.

Sri A. Venkateswara Rao :—The clause deals with disqualification for election for holding office as a Councillor. Under the clause those persons holding an office of profi. are disqualified. My amendment is that persons who are having subsisting contracts should also be disqualified. Now the Government are giving large funds to the Municipalities, Zilla Parishads and other local bodies, and all persons who are having subsisting contracts on the date of election either on behalf of the Municipality or on behalf of the Central or State Governments should be

disqualified for standing for election. Otherwise the entire power will be in their hands.

Sri P. Venkateswarlu :—Mr. Speaker, Sir

Mr. Speaker :—I am not allowing...

Sri P. Venkateswarlu :— A very pertinent point is there.

Mr. Speaker :—I cannot allow... There is no need.

Sri P. Venkateswarlu :—On our amendments so many members have spoken. On the second proviso to the clause nobody has spoken. If there is no need why should we sit here ?.....

Mr. Speaker :—Will the member please hear me ? I am allowing members who have given notice of amendments. Sri Venkateswararao has given notice and he has spoken. If the member wants an opportunity I shall certainly allow but at this rate every member may want to speak on every amendment.

Sri P. Venkateswara Rao :—Why do you presume that every member wants to speak on every amendment ?

Mr. Speaker :—If you want to speak other members may also want to speak...

Sri P. Venkateswarlu :—I want to speak on behalf of the opposition.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు .—ఇది విలేజ్ ఆఫీసర్సుకు సంబంధించినటువంటిది. పంచాయితీలలో అవకాశం లేదు. అయినప్పటికికూడ పట్టణాలు వచ్చేటప్పటికి ఆ విలేజ్ ఆఫీసర్ విలేజ్ ఆఫీసరుగా కాకుండా, ఏ సెలవుపెట్టో బయట కూర్చొనో, మరొక ఆయనకు ఆ ఉద్యోగాన్ని అప్పజెప్పివచ్చినట్లయితే ఆయన మునిసిపల్ కౌన్సిలర్‌గా నిలబడవచ్చును, ఏక్స్‌అఫీషియో గా క్లైమ్‌లో ఉండి పనిచేస్తేమాత్రం డిస్‌క్వాలిఫికేషన్ ఉంటుంది కేవలం సెలవుపెట్టవచ్చో మరో విధంగావచ్చి చక్కబెట్టు

చేయడానికి అవకాశం ఉండే ప్రొవిజన్ ఇక్కడ కన్సిస్తున్నదన్నమాట. అందు చేత విలేజ్ ఆఫీసర్ అనేది డిస్ క్వాలిఫికేషన్ పూర్తిగా ఉండవలసినదే. ఈ ఎమెండ్ మెంట్ అంగీకరించమని కోరుతున్నాను. కారణం ఏమంటే మున్నే ఉన్నితన్ కమిటీ రిపోర్టు ప్రకటించడం జరిగింది. అందులో విలేజ్ ఆఫీసర్సుకు పెర్మనెంట్ స్వభావం ఉన్నది, పెర్మనెంట్ గా ఉండమనే విషయం దానిలో చెప్పబడిన దన్నమాట. ఆ రీత్యా చేసినప్పుడు పంచాయితీ ఆక్టు చూచినప్పటికి, లోకల్ బోర్డ్సు చూచినప్పటికికూడ ఈ ఎమెండ్ మెంట్ అంగీకరించవలసినటువంటి అవసరం ఉంది. అది న్యాయంకనుక ఈ విషయంలో ప్రభుత్వం కన్సిడర్ చేస్తుందని అనుకుంటున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— ఆధ్యక్షా, ఇప్పుడు ఈ సెక్షన్ ప్రొవైజో మన విలేజ్ ఆఫీసర్సు ఎవరైతే డ్యూటీస్ డిశ్చార్జ్ చేయడం లేదో వాళ్ళు కన్ సెస్సు చేయడానికి అవకాశం కల్పిస్తూ ఉంది. మన ఆంధ్రప్రదేశ్ పంచాయితీ ఆక్టులోకూడ ఇట్లాంటిది ఉంది. దానిలో ఉన్నది ఏమిటంటే ఎవరైతే సేరుగా డ్యూటీస్ డిస్ చార్జి చేస్తున్నారో, వాళ్ళను ఎవరైతే గుమాస్తాలుగా పెట్టుకొన్నారో వాళ్ళుకూడ కన్ సెస్సు చేయడానికి వీలులేదని దానిలో స్పష్టంగా ఉంది. ఆ భాగాన్ని దానిలో చేర్చినట్లయితే తానుగాని తన ఏజంట్ ద్వారాగాని నిర్వహిస్తున్నా అతను చేయకుండా ఉండే పద్ధతిని పెట్టడం బాగుంటుందేమో అలా పెట్టడానికి ఆలోచిస్తే మంచిది. లేకపోతే దానిని డిలిట్ చేయడం బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—ఈ విషయాన్నిగురించి, Village Officer, గురించికూడా బాగా ఆలోచించడం జరిగింది. ఇంతకుముందు ఉన్నటువంటి Acts కు ఇప్పుడు ఉన్నటువంటిదానికి వ్యత్యాసం ఏమిటంటే పూర్వము Village Munsifsకు ఉన్న వారసత్వపు హక్కులు తీసివేశారు కాబట్టి ఏదైనా ఇటువంటి వాళ్ళు కూడా నిలబడడానికి వీలుంటే బాగుంటుంద నే ఉద్దేశము కాబట్టి దీనిని అంగీకరించడానికి వీలులేదు.

తరువాత, వెంకటేశ్వరరావుగారు Central Government, Provincial Government contracts గురించి చెప్పారు. అది వేరే Sectionలో వస్తుంది. Contracts గురించి definition వేరే Sectionలో ఇచ్చి ఉన్నామని, అనుకొంటున్నాను. బహుశ 15వ Section అనుకొంటాను. దానికి దీనికి సంబంధం లేదు. కాబట్టి దీనిని అంగీకరించడానికి వీలులేదని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—ఇప్పుడు ఎవరైతే village officersగా work చేయరో, అటువంటివారు నిలబడవచ్చునని మనము decision తీసుకొన్నట్లు

ఉన్నది కదా. అటువంటివాళ్ళకు permission ఇవ్వవచ్చునని ఇప్పుడు అనుకొన్నాము కదా?

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—అదే ఇది. మనము పెట్టింది ఇదే.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— Work చేయనటువంటి వాళ్ళకు అవకాశం ఇవ్వండికాని తాను కాకుంటే, తమ agent ద్వారా చేస్తున్నటువంటి వారికికూడా అవకాశము ఇస్తున్నారు. అది నేను అనేది. మన పంచాయితీ Act లో ఏమి ఉన్నదంటే, తానుగాని, తన agent ద్వారా గాని చేస్తున్నవారు ఎవరైతే ఉన్నారో, వారికి disqualification occur అవుతుందన్నమాట ఇప్పుడు అట్లా కాకుండా తాను చేయకపోతే చాలు అంటున్నారు. గుమస్తా ద్వారా చేస్తే మాత్రం అవకాశం ఇచ్చే ప్రమాదం ఉన్నది. కాబట్టి దానినికూడా దీంట్లో పెట్టండి.

శ్రీ ఎ. వెంకటరామయ్య :—ఒప్పుకొనడం లేదు.

Mr. Speaker :—The question is:

"In clause 14 after the word 'profit' insert the words: or having subsisting contract'."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"Delete the second proviso in clause 14"

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That clause 14 do stand part of the Bill:"

The motion was a dopted.

Clause 14 was added to the Bill.

CLAUSE 15

Sri A. Venkateswar Rao :—Sri, I beg to move : --

"Delete the proviso to sub-clause (1) of clause 15.

Mr. Speaker :—Amendment moved.

Sri P. Rajagopal Naidu :—I beg to move:—

"Delete the proviso to sub-clause (1) of clause 15"

Mr. Speaker :—Amendment moved.

Sri P. Rajagopal Naidu :—Sir, I beg to move ;

"In sub-clause (2) of clause 15 delete the words 'or election"

Mr. Speaker :—Amendment moved.

Sri A. Venkateswara Rao :—I beg to move:

"In sub-clause (2) (c) of clause 15 after the word 'council' insert th word 'or state or central governments'."

Mr. Speaker :—Amendment moved.

Sri P. Rajagopal Naidu :—I beg to move :—

"Delete items (iv) and (v) in the proviso to sub-clause (2) (c) of clause 15."

Mr. Speaker :—Amendment moved.

Sri A. Venkateswara Rao :—I beg to move:—

"Delete items (iv) (v) of sub-clause (2) (c) and sub-clause (2) (d)"

Mr. Speaker :—Amendment moved.

Sri Tenneti Viswanatham :—I beg to move :

"In sub-clause (2) (d) of clause 15 delete the words 'or' and 'against the council',"

Mr. Speaker:— Amendment moved.

Sri P. Rajagopal Naidu :— I beg to move.

In sub clause (i) of clause 15 after the words 'local authority' insert words' any Quasi Government Organisation such as Road Transport Corporation'."

Mr. Speaker :— Amendment moved.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—అధ్యక్ష, ఇక్కడ disqualification clause పెట్టి, ప్రభుత్వము రెండవవైపు ఒక అధికారాన్నికూడా చేతిలో తీసుకొంటున్నది. ఒకటి ఏమిటంటే "to imprisonment for offence under untouchability Act." Imprisonment అయినవాటిని disqualify

చేశారు. అంతే కాకుండా, imprisonment for not less than six months" అయిన వాళ్ళనుకూడా చేశారు, for some reasons., "Provided the Government may for reasons to be recorded in writing direct that such a sentence shall not operate as disqualification" అంటే ఇది indeterminateగా లేకపోతే party in power వాళ్ళకు వ్యతిరేకంగా మిగతావాళ్ళకు ఇచ్చేటటువంటి ఘట్టనలు అనేకము ఉన్నాయి. ఎప్పుడైతే మనము disqualification చేసుకొన్నామో అప్పుడు అది disqualificationగానే ఉండాలి కాని మళ్ళీ గవర్నమెంటు ఈ అధికారాన్ని పురస్కరించుకొని తమ ఇష్టం వచ్చినవాళ్ళకు... "provided the Government may for reasons to be recorded in writing direct that such a sentence shall not operate as a disqualification" అని చెప్పి ఒక power Government తీసుకొన్నది అన్న మాట. ఒక వైపు ఏమో disqualification అని ఇక్కడ ప్రాసుకొంటున్నాడు. రెండవ వైపు ఏమో కావాలంటే "it will not operate as disqualification" అని చెప్పడం సరి అయినటువంటిది కాదు. అందుచేత this proviso must be deleted. అని amendment యివ్వడం జరిగింది. అంతే కాకుండా, ఈ 15లో "Interested in a subsistent lease or contract entered into or any work being done for the council except as a share holder other than a director in a company" అని ఉన్నది. కాబట్టి Section 15లో అవన్నీ తీసుకు వచ్చాము. అందువల్ల దానిని అంగీకరించమని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :ఇది legal practitioners విషయమేమళ్ళీ వచ్చింది. క్రిందటిపర్యాయము బిల్లు మొదట stageలో discuss చేసినప్పుడు, legal practitionersకు disqualification ఎందుకు చేశారంటే, confidential documents అవీ ఉంటాయి. ఉన్నప్పుడు legal practitioners మునిసిపాలిటీకి వ్యతిరేకంగా దావాలు వేస్తారు. అందువల్ల మునిసిపాలిటీకి వ్యతిరేకంగా దావాలు వేసేటటువంటి legal practitionersనుకూడా disqualify చేస్తామన్నారు. అయితే ఇప్పుడు ఏమి చేశారంటే, ఎటువంటి documents confidential, ఎటువంటివి non-confidential అని చెప్పడము కోసం ఒక provision కొత్తగా చేశారు. ఇందులో అది తరువాత వస్తుంది. అందుచేత, ఏ కారణంచేతనైతే అప్పుడు legal practitionersకు disqualification పెట్టామో, అది ఇప్పుడు పోయింది. అందుచేతను, మునిసిపాలిటీమీద దావాలు వేసేటటువంటి lega

practionersను disqualify చేయకూడదు అని చెప్పుతున్నాను. Confidential documents వారి చేతుల్లోకి ఏలాగు రావు. గవర్న్మెంటు చెప్పవారు ఏవి confidential, ఏవి non-confidential అనేది. అందుచేత ఇది objectionable ఏమీ కాదు, ఒప్పుకోవాలని చెప్పుతున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, ఇక్కడ ఒక principle మీద fight చేస్తున్నాము. ఆంటే మొట్టమొదటనుంచి ప్రతి clauseలోను కూడా Governmentకు abundant powers పెట్టుకోవడానికి Government ప్రయత్నము చేస్తున్నది. అలాగు ఉండకుండా చేయాలని...

Sri P. V. Narasimha Rao :—We are agreeing for the deletion of the proviso, Sir. He need not speak on this.

Mr. Speaker :—Because it gives scope for discrimination – వెంకటేశ్వరరావుగారు చెప్పిన point, sub clause (11) provisoను...

Sri P. V. Narasimha Rao :— We are agreeing to that amendment. We are deleting it.

Mr. Speaker :—Because that will give scope for discrimination – Disqualification six months అని పెట్టినట్లు ఉన్నది?

Sri P. V. Narasimha Rao :— If it is of a political character or does not involve any moral delinquency then it does not come at all under this. But if it is not political and it involves moral delinquency, disqualification would be incurred only if it is more than six months.

Mr. Speaker :—Panchayats Actలో one year అని పెట్టినట్లు నాకు జ్ఞాపకము... (interruption) two years అని పెట్టినట్లు ... ...

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— People's Representation Act లో two years అని ఉన్నది. అట్లాగే Gram Panchayat Actలో ఒక Government accept చేసింది. మీరుకూడ accept చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :— అనవసరమండి. దానికి అసలు ఏ మాత్రం శిక్ష పడినవాటిని రానివ్వము అని అంటున్నాము. We are erring on the safer side. There is no need to go for two years.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— People's Representation Actను ఆధారం చేసుకొని పోదామని ఇదివరకు ఒక line ప్రభుత్వాను తీసుకొన్నట్లు మాకు అర్థం అయింది. ఇప్పుడు దానికంటె ఒక line వెనుకకు తగ్గినట్లు ఉన్నదని చెప్పడం తప్పితే మరేమి లేదు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు :— Sub-section (2)లో ఒకటి ఉన్నది. "A person shall be disqualified for election as a councillor..... at the date of nomination" అని అంతవరకు correct. అయితే Returning officerవచ్చి disqualify చేసివేయవచ్చు. మరల ఏమంటున్నారు "or election of ... unsound mind and stands so declared" అని అన్నప్పుడు అసలు nominations file చేయడానికి disqualifications పెట్టారు. వాటిని reject చేయడం కాదా అని! ఎరల unsound mind.అయ్యేటట్లయితే, అది disqualifications లోకి వస్తుంది కాబట్టి "or election" అన్నది delete చేయాలని నేను కోరుతున్నాను.

Mr. Speaker :— What is the objection ? On the date of the nomination it is for the election officer to decide whether he is qualified or not. Then again on the date of election...

Sri P. V. Narasimha Rao :— "A person shall be disqualified for election as a councillor if such person is, at the date of nomination or election...

(a) of unsound mind and stands so declared .."

This perhaps envisages a case where on the date of nomination he is qualified but thereafter before the date of election he incurs one of these things. There is nothing special about it, Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— 15 (b)లో "imprisonment for a period not less than six months" అని ఉన్నది. అక్కడ దాంట్లో ఏమైనా 2 years అని ఉన్నది. Six months అంటే మామూలు చిన్న officersకు కూడా సరిపోతున్నది. Two years అంటే అంత period పడకపోవచ్చు. ఇప్పుడు మన గ్రామ పంచాయితీ Actలో ఉన్నది. తరువాత

Peoples Representation Actలోకూడా పెట్టడంయొక్క ఉద్దేశం అదే. అటువంటప్పుడు దీంట్లో ప్రత్యేకంగా అది ఎందుకు తగ్గించారో అర్థం కావడం లేదు. ఇంకొకటి ఏమిటంటే, political character అనేదానికి ఏ బిల్లులోనూ legalగా ఎక్కడా define చేయలేదు. అటువంటప్పుడు, దానిని ఎవరు నిర్ణయిస్తారు. అందువల్ల, అదికూడా discriminationకే వదలివేయడం జరుగుతున్నది. అందువల్ల, political character అని పెట్టడంవల్ల ఎటువంటి ఉపయోగము ఉండదు. అందువల్ల Peoples Representation Actలో ఉన్నటువంటిదానిని, ఇదివరకు existenceలో ఉన్నటువంటిదానిని, అదే తీసుకువచ్చి దీనిలో పెడితే బాగుంటుందని నేను సూచిస్తున్నాను.

శ్రీ ఎ. వి. నరసింహారావు :—Six months ఉండేటనే బాగుంటుందని ఆలోచించి పెట్టడం జరిగింది. This is a small community Sir, and there is every possiblity that for small minor offences also they might have been sentenced, but having incurred the odium of the society it is better we include such people. That is what we thought, Sir, and I do not think there is any need for any departure from this. ఇక political chracter అనే దానిని గురించి Of course, it has not been defined in any Statute but we generally have an idea of offences which may be termed as having political character. We are considering such cases. Wherever cases of politica character occur we are being lenient, we are releasing them we are giving premature release and all those things Although meticulously it has not been defined in any Act but we know what it is.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— "But we know what it is' అంటే మాకు కూడ చెప్పండి.

శ్రీ ఎ. వి. నరసింహారావు :—Action తీసుకోవడం జరుగుతోంది better treatment ఇవ్వడం జరుగుతోంది. ప్రత్యేక సౌకర్యం ఇవ్వడం జరుగుతోంది, ఇంకా ఏమిచెప్పేది? Political character కాకపోతే అక్కడ ఉండడం safe—If there is any question whether it is of a political character or not we will decide it through the proper channel, Sir.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ప్రొద్దున Questions టైములో వారు ఇక్కడ ఉన్నారో లేదో తెలియదు. 7000 మంది మార్చి 15 తేదీన సత్యాగ్రహం క్రింద జైలులో ఉన్నారని నిన్నో మొన్నో unstarred question లో చెప్పారు ఇవాళ starred questionలో political prisoners లేరని అన్నారు. కాబట్టి Satyagrahis — non-political prisoners కాదు అనే ఉద్దేశంతో answer ఇచ్చారు. కనుక categories చెబితే బాగుంటుంది. తెలుసును అంకే నిన్న ఒకలాగు తెలిసింది, ఇవాళ మరొకలాగు తెలిసింది.

Mr. Speaker :--Please read the clause about disqualification.

Sri P. Rajagopal Naidu :—"to imprisonment for an offence under the Untouchability (Offences) Act... shall be disqualified for election as a councillor..."

Sri A. Venkateswara Rao—:tomprisonment for a period of not less than six months for any offence other than an offence of political character or an offence not involving moral delinquency, such sentence not having been suspended, reversed or the offence pardoned, shall be disqualified for elections as councillor while undergoing the sentence and for five years from the date of the expiration thereof:"

శ్రీ పి. వి. నరసింహారావు :—Completely accepted, Sir. ఇప్పుడు సైకిల్ సవారీ— ఇద్దరు పోతుంటారు—అట్లాంటివి జరిగితే లేనేలేదు. పూర్తి exception ఉన్నది.

Mr. Speaker :--For offences of what nature ? Suppose a man is convicted for one year for offences punishable under Section 324 or 323 of I. P. C. for grievous hurt.....

Sri P. V. Narasimha Rao :—It is a penal offence, Sir.

Mr. Speaker :—For all offences under the Penal Code ... ..

శ్రీ పి. వి. నరసింహారావు :—Not all sir, moral delinquency లేకపోతే చెబ్బలుకొట్టి hurt చేసి, కాళ్లుచేతులు, ఎందుకు విరగ కొట్టుతారు ?

శ్రీ కె. యల్. నరసింహారావు :—6 నెలల శిక్ష పడినంతమాత్రాన 5 సంవత్సరములు—డిస్ క్వాలిఫికేషనా ?

Mr. Speaker :—I think we can make it 'one year'

శ్రీ కె. యల్. నరసింహారావు :—శిక్ష అనుభవిస్తున్న పీరియడ్‌లో జైలులో ఉండి కంటెస్టు చేయడానికి వీలులేదని ఉందేది. ఇప్పుడు 2 years ఆ People's Representation Act తెచ్చి పెట్టాము.

శ్రీ పి. వి. నరసింహారావు :—అయిదేండ్లు టరమ్ ఇచ్చారు గనుక ఒక టరమ్ వరకు—అయిదేండ్లు disqualification అన్నాము. Generally that is the case. Even in the case of other disqualifications. Sir, they are given five years unless the Election Commission in these cases gives a shorter term later on. శిక్ష పడిన తరువాత 5 సంవత్సరముల వరకు disqualification ఉంటుందని అన్నాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—Six months విషయం స్పీకరుగారుచెప్పింది

Mr. Speaker :—We will have it as one year if you don't mind.

Sri P. V. Narasimha Rao :— All right, Sir, I don't mind, Sir,

Mr. Speaker :—It is not a question of any bargaining. Because in the other Act — గ్రామపంచాయితీల ఆక్టులో two years పెట్టుకున్నాము. ఇక్కడ 'one year' అని పెట్టుకుందాము.

Sri Tenneti Viswanatham :—Let the Hon. Minister move the amendment.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—స్పీకరుగారు చెప్పినట్లు one year అని పెట్టుకుందాము.

Sri A. Venkatramiah : Sir, I beg to move (1) In Sub-clause (1) (b), for the words "six months" the words "one year" shall be substituted. (2) In sub-clause (2), for the words "at the date of nomination or election" the words "on the date fixed for scrutiny of nominations for election" shall be substituted.

Mr. Speaker : *Amendments moved.*

మిస్టర్ స్పీకరు :—గ్రామపంచాయితీల ఆక్టులో two years ఉన్నది. ఇక్కడ 'one year' అని పెట్టుకుందాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—'One year' అని move చేయాలి.

Sri A. Venkatramaiah :—'One year' agreed.

Mr. Speaker :—Very good, we will have the amendment.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—4&5 లో ఈ contractors ను సంబంధించి hire ను తీసుకునే వారికి సంబంధించి ఉన్నది. They will be having personal interest in the principal affairs. అందువల్ల 4&5 delete చేయాలి.

Sri P. V. Narasimha Rao :—There is just one thing we would like to add--in that. We are prepared to change it to one year but here the crucial date in the sub-clause (2) is the date of nomination as it is given here. I understand t should be the date of scrutiny of the nomination because these are the rulings and what is provided in the Representation of the People Act also.

మిస్టరు స్పీకరు :—ఆ విధంగా amendment ఇవ్వండి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఇప్పుడు చెప్పింది sub-clause (2) (c) లో 4&5 లో contractors disqualify కారనిఉన్నది, 5 వచ్చి జాబితాలోనుంచి మ్యునిసిపాలిటీకి సంబంధించి hire చేస్తే వారుకూడ disqualify కారని ఉన్నది. సాధారణంగా మ్యునిసిపాలిటీలో interest ఉన్న వారినంతా disqualify చేస్తే మంచిదనే నూత్రం ఆమోదించి ఉన్నాము. అక్కడ exemption limit పెట్టి వారిని పెట్టడం మంచిదికాదు. Contract ఏ రైతు ఉండవచ్చు. ఒక కంట్రాక్టర్ ఏమి చేస్తారంటే ఇంటిలో ఇద్దరు మగ్గరు hospital

contractors, municipality contractors గాని తనకంటె తక్కువగా ఉండవచ్చును. Therefore if he is having any interest in the municipality they must be disqualified.

Mr. Speaker :—Irrespective of the amount involved.

Sri P. Rajagopal Naidu :—Yes, Sir.

శ్రీ పి. వి. నరసింహారావు :—Generally the people having a lease or contract are disqualified. But there are ever so many cases. ఒక పాన్‌పాట్ వాడు ఉంటాడు. చిన్న గోసరి పాపువాడు ఉంటాడు. Odds & ends అమ్మేవాడు అయితే 500 కన్నమించకపోతే అంత లోపల accept చేశాము. 500 వరకు పెట్టి accept చేశాము. This also was very carefully considered, Sir.

Mr. Speaker :—Are you pressing your amendment. Mr. Venkateswara Rao ?

Sri A. Venkateswara Rao :—One amendment is being accepted, Sir,

Mr. Speaker:—One Government amendment.....

శ్రీ పి. వి. నరసింహారావు :—Amendments :

1) 'One year' ది; 2) date of scrutiny.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—Election తీసేశారు కదండి.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :—ఎలెక్షన్ అనేది తీసేశారు.

శ్రీ పి. వి. నరసింహారావు :—తీసేశాము.

Mr. Speaker —So only "date of nomination" but not "election".

Now there is one amendment of Sri Rajagopala Naidu. A separate amendment is not necessary because Mr. Rajgopal Naidu has given notice of the amendment. It reads like this : "Delete the words 'or election'. 'Election" అనే పదాన్ని తీసేస్తే సరిపోతుంది వారు రప్పించారు. I am putting amendment No. 26 to vote–

The question is :

"In sub-clause (2) of clause 15 delete the words 'or election'."

The amendment was adopted.

Mr. Speaker :—For clause 15, there is one amendment : The question is :

"In sub-clause (1) (b), for the words 'six month's, the words 'one year' shall be substituted.

In sub-clause (2), for the words 'at the date of nomination or election', the words 'on the date fixed for scrutiny of nominations for election' shall be substituted."

The amendment was adopted.

Mr. Speaker :—The question is :

"That Clause 15, as amended, do stand part of the Bill."

The motion was adupted Clause 15, as amended, was added to the Bill.

Clause 16.

Mr. Speaker .—There are 8 amendments.

Sri P. Rajagopal Naidu :—Sir, I beg to move :

"Delete the proviso to sub-clause (1) (a) of clause 16".

"In sub-clause (1) (k) of clause 16 delete the following droviso :

'Provided also that nothing in this clause shall apply to an ex-officio councillor'."

Mr. Speaker :— *Amendments moved.*

Sri A. Venkateswara Rao :—Sir, I beg to move :

"Delete the proviso to sub-clause (1) (a) of clause 16".

"In sub-clause (1) (e) of clause 16 after the word 'Council' insert the words 'or State or Central Governments.' "

"Delete sub-clause (1) (f) of clause 15."

"For sub-clause (1) (i) of clause 16 substitute the following :

'Migrated from tha municipal limits.' "

"In sub-clause (2) of clause 16 delete the words 'or the disqualification caused by the sentence is removed by an order of the Government'."

Mr. Speaker :—*Amendments moved.*

Sri P. V. Narasimha Rao :—Amendment No. 30, viz., "Delete the proviso to sub-clause (1) (a) of clause 16" is accepted. Amendment No. 99 also is the same as amendment No. 30.

Mr. Speaker :—The question is:

"Delete the proviso to sub-clause (1) (a) of clause 16."

The amendment was adopted.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు .—అధ్యక్షా, ఒక చిన్న మనవి. 'Ceases to reside in the municipality' అని అన్నారు. ఎన్ని రోజులు అన్నది లేదు. దానికి "మైగేషన్" అన్న పదం వాడితే బాగుంటుందని అమెండ్‌మెంట్ ఇవ్వటంజరిగింది.

Sri P. V. Narasimha Rao :— If it is 'migration' all sorts of questions will arise. What all we are concerned with is that he is not living there. The words used here as they stand, seem to be clear.

శ్రీ తెన్నేటి విశ్వనాథం .—Ceases to reside అంటే ఏమిటి ? Without animus revertendi అనా ? లేకపోతే for more than 3 months అనా ? లేక for more than six months అనా ? ఏదో వ్రాయించండి.

శ్రీ పి. వి. నరసింహారావు .—మైమ్ ఫీక్డర్ అడుగుతున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం .—ఏదో వ్రాయించండి. ఆయ నెలలు అని పెట్టటానికి ఒప్పుకోండి. ఆరు నెలలు అయితే న్యాయమే. ఆరు నెలలంటారేమో రాళ

పోతే ఫరవాలేదు. ఇదివరకు రూలింగ్స్‌లోకూడ యీ మోస్తరుగా వచ్చింది వాళ్ళున్నారు— ఏనిమస్ రివర్ టండై లేనప్పుడు ఎందుకు అని. ఆరు నెలలు అని మీరు కలపండి శాశ్వతమవుతే. Ceases to reside for more than six months అని వ్రాసేయండి.

శ్రీ ఎ. వెంకట్రామయ్య .— ఇందులో మనం ఒక టైమ్ ఫిక్స్ చేసిన పుడు, ఆ టైమ్ ప్రకారంగా అతడు బయటకుపోయినా, ఫారెక్‌కపోయినా, అతని మెంబర్‌షిప్ కంపల్సరీగా సీజ్ అవుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం .— అప్పుడున్న ప్రకారంగా వారు ఎప్పుడు అవుతారు ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య .— కొంతవరకు ఒక టైమ్ ఫిక్స్ చెస్తే బాగుంటుంది అని అంటే ఆరు నెలలు అని పెట్టండి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం .— ఆ సవరణం నేను చేస్తున్నాను. I move

"After the words 'reside' the words 'for a period of more than six months" may be inserted." Government amendment move చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. వెంకట్రామయ్య .—యిది యింకొక క్లాజులోకూడ వున్నట్లున్నది. అయినా యిక్కడకూడా పెట్టుకున్నా నష్టం లేదు.

శ్రీ ఎ. వెంక టేశ్వరరావు .—దీనిలో 'or the disqualification caused by the sentence is removed by an order of the Government' అని వ్రాశారు. మనం ఎప్పుడైతే అందులో ప్రొవిజో డిలీట్ చేశామో ఇక్కడ ఇది రిడండెంట్ అవుతుంది. కాబట్టి అది తీసివేయవలసి వస్తుంది. అది కాన్‌సిక్వెన్షియల్‌గా పోవలసి ఉంటుంది.

Sri P. V. Narasimha Rao :–This is only consequential.

Sri A. Venkateswara Rao :— I am not pressing the following amendments :

"In sub-clause (1) (e) of clause 16 after the word 'council' insert the words 'or State or Central Governments."

"Delete sub-clause (1) (f) of clause 16."

"For sub-clause (1) (i) of clause 16 substituted the following :

'Migrated from the municipal limits."

The amendments were withdrawn by leave of the House.

శ్రీ పి. రాజగోపాలనాయుడు.—అధ్యక్షా, జిల్లా పరిషత్‌లో మూడు మీటింగ్స్‌కు రాకపోతే 'He ceases to be a member' అన్నారు. అంతే కాదు, కొత్తగా రాబోయే జిల్లాపరిషత్‌లలోకూడ మరల ఆయన సభ్యత్వము వహించటానికి వీలులేదని యీ మధ్య గవర్న్‌మెంట్ రూలింగ్ పంపించి ఉన్నారు. ఎందుకంటే, ఆయన పర్సనల్ ఇంటరెస్టు తీసుకోకపోతే ఏమి లాభం ? అందుచేత ఆతడు రావటానికి వీలులేదు అన్నారు. కాని ఇక్కడ మునిసిపాలిటీలో "Provided also that nothing in this clause shall apply to an ex-officio councillor." అని అన్నారు. ఎక్స్ ఆఫీషియో కౌన్సిలర్‌గా ఉన్నంత మాత్రాన ఆతడు మీటింగ్‌కు రాకపోయినా ఆతడు కంటిన్యూ కావటానికి ఎందుకు అంగీకరించాలి అని నేను అడుగుతున్నాను. మూడు మీటింగ్స్‌కు హాజరు కాని వారు చెల్లిపోయిన జిల్లాపరిషత్తులలో, లేపు రికాన్‌స్టిట్యూట్ అయ్యే జిల్లాపరిషత్‌లలోకూడ ఉండటానికి వీలులేదని రూలింగ్ ఇచ్చిన గవర్న్‌మెంట్ మరల ఇక్కడ ఫీరిని ఎందుకు ఉంచారో తెలియదు. కాబట్టి ఇక్కడ వారుకూడ మూడు మీటింగ్‌లకు రాకపోతే చెల్లకూడదు అని ఉండాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య.— ఎం. ఎల్. ఏ.లు జిల్లాపరిషత్తులలో ఉన్నదానికి, మునిసిపాలటీస్‌లో ఉన్నదానికి డిఫరెన్స్ ఉంది. అందులో చాలా వ్యత్యాసము ఉంది. పురపాలక సంఘాలలో వారిని మనం ఎక్స్ ఆఫీషియో మెంబర్స్‌గా పెడుతున్నాము. వాళ్ళు చైర్‌మన్‌గా కంటెస్టు చేయడానికి వీలులేదు. పరిషత్‌లు పెద్దవి; మునిసిపాలిటీలు చిన్నవి. కాబట్టి మునిసిపాలిటీస్‌లో ఎం. ఎల్. ఏ.లకు యీ అవకాశం ఇస్తే బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో పెట్టాము.

Mr. Speaker :—The question is :

"In sub-clause (1) (k) of clause 16 delete the following proviso :

'Provided also that nothing in this clause shall apply to an ex-officio councillor.'"

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"In sub-clause (2) of clause 16 delete the words 'or the disqualification caused by the sentence is removed by an order of the Government'."

The amendment was adopted.

Mr. Speaker :— There is one amendment in which Government have given notice. The Minister will move the amendment.

Sri Alapati Venkatramayya :—Sir, I beg to move :

"In clause 16 sub-clause 1 (i), after the words 'cease to reside', the words 'for a period of more than six months' shall be inserted."

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"In clause 16 sub-clause (1) (i), after the words 'cease to reside', the words 'for a period of more than six months, shall be inserted."

The amendment was adopted.

Mr. Speaker :—The question is :

"That clause 16, as amended, do stand part of the Bill.

The motion was adopted. Clause 16, as amended was added to the Bill.

CLAUSE 17.

Sri A. Venkateswara Rao :—Sir, I beg to move :

"Add the following at the end of sub-clause ( ) of Clause 17 :

'If an appeal is not presented to the High Court with in

a period of 30 days from the date of such decision'."

"In sub-clause (3) of clause 17 after the word 'decision insert the words 'of the District Judge or High Court'."

Mr. Speaker :—Amendment moved.

Sri A. Venkateswar Rao :—Here this is with regard to deciding the question of disqualification. It is true that the District Judge should be the authority to decide all such questions. My amendment is that there must be a provision for appeal to the High Court. It should not be that the order of the District Judge should be final. There must also be a provision for appeal and that must be to the High Court.

Sri P. V. Narasimha Rao :—There is no question of second appeal, Sir.

Mr. Speaker :—The question is :

"In sub-clause (3) of clause 17 after the word 'decision insert the words 'of the District Judge or High Court'."

The amendment was negatived.

Mr. Speaker : —The question is :

"That Clause 17 do stand part of the Bill,"

The motion was adopted.
Clause 17 was added othe Bill.

CLAUSES 18 and 19

Mr. Speaker :—The question is :

"That clauses 18 and 19 do stand part of the Bill"

The motion was adopted and Clauses 18 and 19 were added to the Bill.

CLAUSE 20

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move

"In sub-clause (1) (a) of clause 20 for the words 'five year' substitute the words 'three years'."

"In sub-clause (1) (a) of clause 20 for the words 'five years' substitute the words 'one year'."

Mr. Speaker :—Amendment moved.

Sri P. Rajagopal Naidu :—Sir I beg to move :

"Delete sub-clause (1) (b) of clause 20."

Mr. Speaker :—Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Term 5 years అని క్రొత్త పదం వచ్చినది. ఎంత తక్కువగా ఉంటే అంత ప్రజలకు సన్నిహితంగా వెళ్ళడానికి అవకాశం వస్తుంది. ఆ ఊళ్ళో settle అయి ఆలోచించుకొని పనిచేద్దాము– అనే పరిస్థితిలో వున్నా యిక్కడ వచ్చిన దానినిబట్టి ఒకసారి election అయి పూర్చున్నవాడు తనయొక్క– interests ను maintain చేయడానికి వ్యవహారం చేయడం తప్పితే ఊరి వ్యవహారాలకు సంబంధించినవి ఆలోచించడం చాల తక్కువగా ఉన్నది. అలా చేయదలచుకొన్నవాడు ఎప్పటికప్పుడు రావడానికి అవకాశం ఉంటుంది. అందు వల్ల మేము alternative amendment యిచ్చాము. నేను విశ్వనాథంగారికి

కలిసి యిచ్చిన దానిలో three years అని యిచ్చాము. నేను ఒక్కడిని యిచ్చిన దానిలో one year అని యిచ్చాను. ఆరెండు ఉండాలని. కనీసం ఒకటి అయినా ఒప్పుకుంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—One year అని యివ్వడంలో మీ ఉద్దేశ్యం ఏమిటి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎప్పటికప్పుడు election జరిగితే జనానికి ఈ సంగతి తెలుస్తుంది.

మిస్టర్ స్పీకరు:—అదేనా మరొక ఉద్దేశ్యమా ? త్వరగా సోషలిజం వస్తుందనా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Socialism అట్లారాదు. Election లో డబ్బు ఖర్చు చేస్తే సోషలిజంవస్తే సంతోషిస్తాము. కాని అట్లారాదు. వ్యభిచారం పెరగడం, రోగము పెరగడం, మధ్య దళారీలు పెరగడం వాడు వీడు డబ్బుకాజేయడం.

శ్రీ పి. వి. నరసింహారావు :—అందుకే 5 ఏండ్లకు ఒకసారి అన్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— సోషలిజమునకు ఏ మీ అవకాశం లేదు.

మిస్టరు స్పీకర్ :—5 ఏండు చేస్తే ఏమి పోయింది ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—క్రొత్తగా 5 ఏండ్లు ఎందుకు ? మూడు ఏండ్లు ఉన్నది గదా !

మిస్టరు స్పీకర్ :—సరే కానీయండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Malpractices వల్ల సోషలిజం వచ్చేటట్లయితే అది మన జనంలో వద్దని చెప్పుకోవలసి వస్తుంది.

మిస్టరు స్పీకర్ :—డబ్బుగల వాళ్ళంతా elections లో తగలేస్తూ ఉంటారు. కాబట్టి ఆ విధంగా కొంతవరకు — డబ్బు తీసుకొనే దానికి వీలు ఉంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వాళ్ళు ఖాళీ అయిపోతే మనకు బాధ ఏమిలేదు. 5 సంవత్సరములు కూర్చుంటే 15 సంవత్సరముల elections కు

సరిపోయిన డబ్బు సంపాదించు కుంటున్నారు. వాళ్ళకు immunity సంవత్సరం లోగానే వ్రాసుకుంటారు, ఇదివరకు ఉన్నట్లు direct franchise ప్రకారం elect అయి వస్తే బాగుంటుంది. తమరు చెప్పినట్లు ప్రజలదగ్గరకు సరాసరి వెళ్ళి ప్రజలకు direct franchise వస్తుంది. ఆ అవకాశం వారు ఒప్పుకోవడం లేదు. కనుక సంవత్సరం అయినా జరగాలి లేకపోతే మూడు సంవత్సరములకు అయినా జరగడం అవసరం అని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—మూడు సంవత్సరములు చాల అవసరం. 5 సంవత్సరములు అనవసరం ఎందుకో కొంతవరకు ఆయన సూచించారు. మన experience ను బట్టి నేను మనవిచేస్తున్నాను. కొన్నిచోట్ల Councillors మంచి వాళ్ళు రాక పోయినట్లయితే మార్చు కొనేందుకు electorate కు అవకాశం తొందర తొందరగా యివ్వాలి. అమెరికాలో House of Representatives అన్నిటి కన్న చాల important body కదా ! Supreme Body అయినప్పటికీకూడ ప్రతి రెండుఏండ్లకు elect అవుతూఉంటుంది. Municipalitiesలో అందరికి chance యివ్వడానికి మూడు ఏండ్లు ఉన్నట్లయితే మంచిది అవుతుంది. మామూలుగా దుర్మార్గంలోకి దిగిన officers ను పట్టుకోవడం సులభం అవుతుంది గాని elected people ను అదమాయించడం చాలకష్టం అవుతుంది. వీ లైనంత మటుకు అట్లే పెరగకుండా చేయడానికి అవకాశాలు అ మో స్తరుగా చేసుకోవడం మంచిదని అభిప్రాయ పడుతున్నాను. అందుచేత మూడు ఏండ్లు చాలు ప్రభుత్వం వారుకూడ ఒప్పుకోండి.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—ఈ బిల్లు ద్వారా అనేక powers గవర్న మెంటు తీసుకొంటున్నది. తీసుకొనేదికూడ కేవలం తమ పార్టీకి అనుకూలంగా ఉన్నటువంటి, Rules లేక wards విభజన యివన్నీ చేసుకొని, అటువంటి వాళ్ళను ఎన్నుకొని మళ్ళీ వాళ్ళకు 5 సంవత్సరములు కాలపరిమితి యివ్వడం అంత న్యాయం కాదు. అటువంటి వాళ్ళను గురించి మూడు సంవత్సరములుకన్న ఎక్కువ కాలపరిమితి యివ్వకూడదని నా amendment యొక్క ఉద్దేశ్యం.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—గతంలో మూడు సంవత్సరములు ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏమి యిబ్బందులు వచ్చినాయో ఏమీ చెప్పలేదు. అసెంబ్లి elections 5 సంవత్సరములు ఉంది. అదే విధంగా పంచాయితీలకు మార్చారు. సమితులకు మార్చారుఅని యిదిచేశారు. కాని యిది towns కు సంబంధించి నటువంటిది. పెద్ద యిబ్బందికూడ ఉండదు. voters కూడ ఎక్కువ భాగం educated voters, అనుభవం ఉన్నటువంటివాళ్ళు మూడు సంవత్సరముల కొక తడవ

పెట్టితే సభ్యులయొక్క- పరిమితినిబట్టి వారియొక్క- శక్తిసామర్థ్యాలనుబట్టి elect చేసుకోవడం జరుగుతుంది. కనుక మూడు సంవత్సరములు accept చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :— ప్రభుత్వానికి మూడు సంవత్సరములు అయిదు సంవత్సరములు అనే దానిమీద ప్రత్యేకించి యిబ్బంది ఏమీరాలేదు. ఆంధ్ర దేశంలో ఉన్నటువంటి పురపాలక సంఘాల ఆధ్యక్షులందరుకూడ 5 సంవత్సరములు కావాలని కోరడంవల్ల యిదివరకు amendment Bill తీసుకువచ్చి 5 సంవత్సరాలు పెట్టుకున్నాము. ఆ ఉద్దేశ్యంతోనే 5 సంవత్సరములు మంచిదని ఈ బిల్లులో పెట్టడం జరిగింది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు కొన్నిపదాలు ఉపయోగించారు. కొన్ని పదాలలో వారికిఅనుభవం తక్కువఅని మనఅందరికి తెలుసు. corruption మూడుసంవత్సరాలు ఉన్నా జరుగుతుంది, 5 సంవత్సరాలు ఉన్నా జరుగుతుంది. ఆసెంబ్లీకి 5 సంవత్సరములు మనం చేసుకున్నప్పుడు ఇదికూడ 5సంవత్సరములు ఉండడం మంచిదనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది.

Mr. Speaker : —The question is :

"In sub-clause (1) (a) of clause 20 for the words 'five years' substitute the words 'three years'."

The amendment was declared negatived.

A poll was demanded

The House then divided.

Ayes 36; Noes 90; Neutrals Nill.

The amendment was negatived.

Mr. Speaker:—The question is :

"In sub-clause (1) (a) of clause 20 for the words 'five years' substitute the words 'one year'."

"Delete sub-clause (1) (b) of clause 20."

The amendments were negatived.

Mr. Speaker :—The question is :

" That clause 20 do stand part of the Bill.

The motion was adopted. Clause 20 was added to the Bill.

CLAUSES 21 and 22.

Mr. Speaker :—The question is :

"That clauses 21 and 22 do stand part of the Bill.

The motion was adopted

Clauses 21 and 22 were added to the Bill.

CLAUSE 23.

Sri A. Sarveswara Rao :—Sir, I beg to move :

For sub-clause (1) of clause 23 substitute the following :

"The Chairman of a Municipality shall be elected directly by the electors of the entire municipality."

Sri A. Serveswara Rao :— Sir, I beg to move :

For sub-clauses (1) and (2) of clause 23 substitute the following :

"The first meeting of councillors to elect a Chairman and a Vice-Chairman shall be called on the next day on which the results of the ordinary election to the council have been published."

Mr. Speaker :—Amendments moved.

Sri Vavilala Gopalakrishnayya :—Sir, I beg to move :

Add the words "for each year" at the end of sub-clauses (1) and (2).

Mr. Speaker :—Amendment moved.

Sri Tenneti Viswanatham :—Sir, I beg to move :

In sub-clause (2) of clause 23 for the words 'fifteen days" substitute the words "twenty-four hours."

Mr. Speaker :—Amendment moved.

Sri A. Venkatramayya :—Sir, I beg to move :

Renumber sub-clause (3) as sub-clause (4) and before the sub-clause as so renumbered, insert the following sub-clause :

'(3) The aldermen and the ex-officio councillors shall not be entitled to participate in the meeting convened for the election of the Chairman or the Vice-Chairman.'

Mr. Speaker :—Amendment moved.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ఈ క్లాజు చాలా ముఖ్యమైనది. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు– చైర్మన్ ఛాంబర్ వారి కోరికపై యీ కౌన్సిల్ యొక్క కాలాన్ని పెంచడం జరిగింది అని. అంటే, చైర్మన్ యొక్క ప్రాతినిధ్యం వహించిన సంస్థల అభిప్రాయాన్ని మనం గౌరవించాలనే ఉద్దేశంతో మన మంత్రిగారు దానిని గౌరవించడం జరిగింది. అదే విధంగా, చైర్మన్ ఛాంబర్ వారితోపాటుగా, రత్న సభాపతి మొదలియార్ కమిటీలో అనేకమంది మేధావులు, హేమా హేమీలు వుండేవారు. వారంతా కలిసి అభిప్రాయపడ్డారు– చైర్మన్‌ను డైరక్టుగా ఓటర్సు ఎన్నుకున్నట్లయితే బాగుంటుంది, ఆయన హోదా పెరుగుతుంది, అని చాలా కాలంగా చెబుతున్నారు కాబట్టి, ఈ క్లాజును చైర్మన్‌ను డైరెక్టుగా ఎన్నుకొనేటట్లుగా మార్చ వలసిన అవసరమున్నది. ఇదివరకువారికి మూడు సంవత్సరాలు వుంటే, యిప్పుడు అయిదు సంవత్సరాలు అవకాశం యిస్తున్నాం కాబట్టి అటువంటప్పుడు ప్రజలయొక్క గౌరవం, ఆదరాభిమానాలుగల వ్యక్తి అక్కడ వుంటే బాగుంటుంది కాబట్టి, అప్పుడతను father of the town అవుతాడు కాబట్టి దీనిని అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రత్నసభాపతి మొదలియార్ కమిటీలో సభ్యులుగా వున్నవారు మనవద్దకూడా వున్నారు. చలపతిరావుగారు, వారు కూడా డైరెక్టుగా ఎన్నుకుంటే బాగుంటుందని, కనీసం చిన్న మునిసిపాలిటీలకైనా యిది వుండి తీరాలని వారు కమిటీలో సూచించారు.

మిస్టర్ స్పీకర్ :— బహుశా వారిప్పుడేమైనా అభిప్రాయం మార్చుకున్నారేమో !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తెలియదు.

Mr. Speaker:-Because he has to vote for the amendment.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు సూచించిన విషయాన్ని జ్ఞాపకంచేస్తున్నాను. నా amendment 'one year' అని. కార్పొరేషనుకు మేయర్‌ను ప్రతి సంవత్సరం ఎన్నుకుంటారు. అట్లాగే మునిసిపాలిటీలలోకూడా పరిపాలన మారితే పరిపాలనలో చక్కని మార్పు రావడానికి అవకాశం వుంటుంది. చలపతిరావుగారుకూడ దీనికి ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను.

Mr. Speaker :—Let us see what his position is.

శ్రీ వి. సత్యనారాయణ .— అధ్యక్షా, నాదొక అమెండుమెంటు వున్నది. ఈ ఎన్నికలు అయిన మరుసటి రోజునే చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికలు కూడా జరగాలని నా సవరణ. దానిని మంత్రిగారు ఆమోదించాలి. మనం వారం రోజులనుంచి డిబేటు వింటున్నాం. పంచాయితీ సమితుల ఎలక్షన్స్‌లో మనుషులను ఎత్తుకపోవడం, డబ్బులు యివ్వడం మొదలైనవన్నీ జరుగుతున్నాయి. ఆ పద్ధతుల్ని మునిసిపాలిటీలలోకికూడా తీసుకువస్తే యిక్కడి వాతావరణంకూడా పూర్తిగా చెడిపోతుంది. అందువల్ల ఆరోజునే వారి ఎన్నికలు జరిపిస్తే బాగుంటుంది. పంచాయితీ ఆక్టులో దానిని మనం accept చేశాము. ఇక్కడకూడా దానిని ఒప్పుకుంటే problem solve అవుతుందని నువ్వి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం .— మేముకూడా ఇచ్చాము యిలాంటి అమెండుమెంటు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు .— ఇది అయిపోయినతరువాత తక్కినవి తీసుకుందాము. ఎక్కువ టైము పడుతుంది అనుకుంటే గిలిటన్ చేసేద్దాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం .— ఇందులో కాంట్రోవర్షియల్ క్లాజెస్ కొంచెమే వున్నాయి. చాలవరకు రొటీన్ క్లాజెస్. మధ్యాహ్నం మీరు చూస్తారుగదా! కోరం లేకుండాకూడా pass చెయ్యవచ్చు. 24 hours అనే విషయమున్నది. పూర్వకాలం ఎలక్షన్స్ అయిపోయినతర్వాత కొంతకాలం టైము యివ్వడం ఆలవాటు. అయితే రానురాను దేశంలో పరిస్థితులు మారిపోతున్నాయి. మనం కూడా కొంతవరకు వాస్తవ పరిస్థితుల దగ్గరకు రావాలి. పూర్వకాలంలో టైము యిచ్చారు కాబట్టి, పదిహేను రోజులో, పెల్లాళ్ళో, యిప్పుడుకూడా అలాగే వుండాలనడం న్యాయం కాదు. ఆచరణలో జరుగుతున్న వ్యవహారాలను ఆనేకం మనం చూస్తున్నాం. నానా యిబ్బందులూ అయిపోతున్నాయి. మెంబర్సును తీసుకపోవడం ఎన్నెన్నో చోట్ల జరుగుతున్నది. అది అందరికీ తెలుసు. బహుశా తమకు యిక్కడ చెప్పడానికి అవకాశం లేకపోయినా, తమ పర్సనల్ నాలజ్డికి వచ్చి వుంటాయి. కేన్వాసింగ్‌కు టైము వుంటుందా? అని మంత్రిగారు అన్నారు. అదేమీ పెద్ద కష్టమైన విషయం కాదు. ఖరుగా నెలరోజులు కేన్వాస్ చేసిన

తర్వాత వేరే మళ్ళా పెద్దగా చేయవలసిన అవసరం లేదు. ఎవరు నాలాళ్ళో, ఎవరు పరాయివాళ్ళో తెలిసిపోతుంది. 24 hours గనుక చేసినట్లయితే మనం evilsను minimise చేయగలుగుతాము. Evils ఎలాగూ వుంటాయి. మనమొక్క duty evilsను తగ్గించడం. అందుకు ప్రయత్నించాలి. 15 రోజులు అవకాశం యిచ్చి, సమితులలో జరిగిన వ్యవహారాలు ఈ 87 మునిసిపాలిటీలలోకికూడా తీసుకురావడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. జాగ్రత్తగా ఆలోచించి మంత్రిగారు జవాబు చెబితే బాగుంటుంది. తొందరగాలేచిమాత్రం 'కాదు' అనకండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు .— అధ్యక్షా, ఇందాక మేము మనవి చేశాము. ఇవన్ని ఒకేసారి పెట్టడానికి అవకాశం వున్నది. ఈ ఒక్క క్లాజు చాలా important clause అనికూడా మనవిచేస్తున్నాను. ఇందులో చైర్మన్ ఎలక్షన్ ఎట్లా జరుపుకోవాలనే విషయం ఉన్నది. మొట్టమొదట మంత్రిగారి దృష్టికి పంచాయితీబోర్డు ఎలక్షన్స్‌గూర్చి తీసుకువస్తాను. ప్రెసిడెంటు ఎలక్షనుకూడా సెంటనే జరుగుతుంది. అప్పుడేమీ యిబ్బందులు లేవు. అంతేగాక, చెన్నారెడ్డిగారు కొంతకాలం ఆపోజిషన్‌లో వుండడంవల్ల నూతన భావాలతో కాబినెట్‌లోకి వచ్చిన తర్వాత దీనిని ప్రవేశ పెట్టడం జరిగింది. పంచాయితీ అధ్యక్షుని ఎన్నికకూడా వెంటనే జరిపించాలన్నారు. అలాగే యిక్కడకూడా కాన్సిల్‌కు జరిగిన వెంటనే చైర్మన్ ఎలక్షన్‌కూడా జరిగితే చాలావరకు అవినీతి తగ్గడానికి అవకాశ ముంటుంది. అలాగే గతంలో చంద్రమౌళిగారు పంచాయితీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు ప్రెసిడెంటు ఎన్నికను ఓటర్లకే వదిలిపెట్టాము. అది చాలా గొప్ప సాంప్రదాయంగా. అంతర్జాతీయంగాకూడా దానికి ఖ్యాతి వచ్చింది. అలాగే యిక్కడకూడా చైర్మన్ ఎన్నికలలో ఆ పద్ధతిని పెడితే చాలావరకు అవినీతి తగ్గి ఎలక్షన్స్ చక్కగా ప్రాపర్‌గా జరగడానికి అవకాశ ముంటుందని, కనుక దానిని accept చేయవలసిందని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ .— వెంకటేశ్వరరావుగారూ మీరు ప్రతిదానికి లేస్తుంటే ఏది యింపార్టెంటో ఏది అన్ యింపార్టెంటో తెలియదు. అందువల్ల ముఖ్యమైన వాటిపైన మీరు మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ ఎ. వెంకట్రామయ్య .— చైర్మన్ సమిష్టిగా పట్టణంలోని ప్రజానీకం అందరితో ఎన్నుకోవడానికి ఆపోజిషన్ లీడర్ గారు చెప్పారు. 1956వ సంవత్సరంలో ఆంధ్ర దేశంలోనేగాకుండా యితర రాష్ట్రాలలోకూడా ఎన్నికలు జరిగినవి. ఆ తర్వాత పంచాయితీ ఎన్నికల అనుభవంద్వారా, వచ్చిన ఫలితాలద్వారా, ప్రజల కోరి

కనుక ఆ బిల్లులో మార్పులు చేసుకున్నాం. అలాంటి పరిస్థితులు అనుభవంలో వున్న ప్పుడు చైర్మన్ ఎన్నిక సమిష్టిగా పెట్టడం సమంజసం కాదని యీవిధంగా యిందులో పొందుపరచడం జరిగింది. కనుక ఆ అమెండుమెంటును అంగీకరించడానికి వీలులేదని మనవిజేస్తున్నాను.

Mr. Speaker :—The question is :

For sub-clause (1) of Clause 23 substitute the following:

"The Chairman of the municipality shall be elected directly by the electors of the entire municipality."

The amendment was declared negatived.

Shri A. Sarveswara Rao pressed for a division.

The House divided thus :

Ayes 37, Noes 86, Neutrals Nil.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

Add the words "for each year" at the end of sub-clauses (1) and (2)

The amendment was declared negatived.

Sri Vavilala Gopalakrishnayya pressed for a divison

The House divided thus:

Ayes 39: Noes 88, Neutrals Nil.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

For sub-clauses (1) and (2) of Clause 23 substitute the following :

"The first meeting of the councillors to elect a Chairman and a Vice-Chairman shall be called on the next day on which the results of the ordinary election to the council have been published."

The amendment was negatived.

Mr. Speaker :—The question is:

In sub-clause (2) of Clause 23 for the words "fifteen days" substitute the words "twenty-four hours."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

Renumber sub-clause (3) as sub-clause (4) and before the sub-clause as so renumbered, insert the following sub-clause :

"3. The aldermen and the ex-officio councillors shall not be entitled to participate in the meeting convened for the election of the Chairman or the vice-Chairman."

The amendment was adopted.

Mr. Speaker :—The question is :

That Clause 23, as amended, do stand part of the Bill.

The Motion was adopted.

Clause 23, as amended, was added to the Bill.

CLAUSE 24.

Mr. Speaker :—The question is :

"That Clause 24 do stand part of the Bill".

The motion was adopted.

Clause 24 was added to the Bill.

CLAUSE 25.

Shri P. Rajagopal Naidu :—Mr Speaker, Sir, I beg to move :

In sub-clause (1) of Clause 25 after the words "Vice-Chairman shall" insert the words "after giving notice of not lelss than seven clear days to the councillor."

Mr Speaker :—Amendment moved.

Sri P. Rajagopal Naidu :—చైర్మను స్థానం వేకెంట్ అయితే ఇన్ చైర్మనువచ్చి ఫంక్షను చేస్తాడు ఆతరువాత he shall convene a meeting of the council for election of Chairman within fifteen days అనివుంది. పదిహేను రోజులు వుండవచ్చు, 7 రోజులుకూడ వుండవచ్చు. ఆ ఆ మెండు మెంటులో not less than seven clear days అనివుంది, అది సరి కాదు. After giving notice of seven clear days to the councillors. అని పెట్టాలని నాసవరణ

Sri P. V. Narasimha Rao :—No, Sir.

Mr. Speaker :—The question is :

In sub-clause (1) of Clause 25 after the words "Vice-Chairman shall" insert the words "after giving notice of not less than seven clear days to the councilloor."

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That clause 25 do stand part of the Bill."

The motion was adopted.

Clause 25 was added to the Bill.

CLAUSES 26 and 27

Mr. Speaker :—The questions is :

"That Clauses 26 and 27 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 26 and 27 were added to the Bill.

CLAUSE 28

Shri A. Sarveswara Rao :—Mr. Speaker, Sir, I beg to move :

In sub-clause (4) of Clause 28 delete the words "whichever is earlier."

Shri Tenneti Viswanatham :—Sir, I beg to move :

Delete Clause 28, and the words "executive committee wherever it occurs in the Act."

Shri T. V. S. Chalapathi Rao :—Sir, I beg to move :

Add the following at the end of sub-clause (3) of Clause 28.

"The Election of the Executive Committee shall be held once in a year. The retiring Member is eligible for re-election."

Shri A. Venkateswara Rao :—Sir, I beg to move : Add the following as new sub-clause (7) of Clause 28 :

"The Council may, with the prior approval of the Government, elect two more Committees consisting of not more than five members from among the councillors in accordance with the system of proportional representation by means of single transferable vote by secret ballot and assign the subjects as may be prescribed."

Mr. Speaker :—Amendments moved :

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఎక్జిక్యూటివ్ కమిటీ తీసేయాలని నా అభిప్రాయం. ఎక్జిక్యూటివ్ కమిటీ వుంచి మరికొన్ని కమిటీలుకూడా వుంచాలనేది వేరే వస్తున్నది. ఎక్జిక్యూటివ్ కమిటీ కొత్తగా క్రియేట్ చేశారు. ఇది అక్కరలేదు. మనం ఆర్డినరీ డెమొక్రసీలో వున్నాము కనుక మూడవ స్ట్రేంజరును రాకుండా చేయాలనేది అమెండుమెంటు. కౌన్సిలు సావరిన్ బాడీ అని, దానిని తప్పించి ఇండిపెండెంట్ బాడీని క్రియేట్ చేయడం ధర్మానికి వ్యతిరేకం. నేను చెప్పింది ఓపెన్ మైండ్‌తో విని, ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, ఎక్జిక్యూటివ్ కమిటీ వుండవద్దు ఇతర కమిటీలు కావాలని — యీ అమెండుమెంటు వారు ఒప్పుకుంటే నా అమెండుమెంటువస్తుంది. ప్రభుత్వం ఎక్జిక్యూటివ్ కమిటీని అట్లాగే వుంచాలంటే ఎక్జిక్యూటివ్ కమిటీ కాకుండా ఇతర కమిటీలు కూడ as may be specified by the Government .....ఇదివరకుకూడ 4—5 కమిటీలు వుండేవి. ఇప్పుడు ఎక్జిక్యూటివ్ కమిటీకి సర్వాధికారాలు—డిక్టేటోరియల్ పవర్, కాన్‌సెంట్రేషన్ ఆఫ్ పవర్ గా వుంటోంది. కౌన్సిలుకు, ఇతర కమిటీలకు అధికారాలిస్తూ అమెండుమెంటు ఒప్పుకుంటే అభ్యంతరంవుండకూడదు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ఇదేమీ పెద్ద అమెండుమెంటు కాదు. 24వ పేజీ సబ్‌క్లాజ్ 4లో 'whichever is earlier' అనేమాట వాడారు. అది

సరైనది కాదనుకుంటాను. లా మంత్రిగారు ఒకసారిచూచి అదే సరైనది అంటే ఆభ్యంతరంలేదు కాని ఒక్కసారి పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఎక్జిక్యూటివ్ కమిటీగురించి అనేకసార్లు యిక్కడ చర్చించడం జరిగింది. గౌరవ సభ్యులను మేముగాని, మమ్ములను గౌరవ సభ్యులుగాని కన్విన్స్ చేసే పరిస్థితి కనుపిస్తోంది. ఎక్జిక్యూటివ్ కమిటీని ఒక కొత్త ఎక్స్‌పెరిమెంట్‌గా పైలట్ అవుట్ చేయాలని చాలామంది సలహా యిచ్చారు. వాటి ప్రకారం గవర్నమెంటు యీ నిర్ణయానికి వచ్చింది. దానివల్ల కొన్నిలు అధికారాలు అబ్జెక్ట్ అవుతాయని మిత్రులు సందేహపడుతున్నారు. ఇదివరకు కొన్నిలుకు ఏమీ అధికారాలులేకుండె. ముఖ్యమైన అధికారాలన్నీ కమిషనర్సు చేతిలోనే కాన్సెంట్రేట్ అయి వుండెననే విమర్శకూడ వచ్చింది. ఈ నాడు కమిషనర్సును తగ్గించి సర్వాధికారాలు మూడు బాడీలలో కొంతవరకు డివ్యూజ్ చేయడం జరిగింది. కొన్ని అధికారాలు కొన్నిలుకు, కొన్ని ఎక్జిక్యూటివ్ కమిటీకి, కొన్ని సెక్రటరీకి, కొన్ని చైర్మనుకు యివ్వడం జరిగింది. మిటిక్యులస్‌గా డివైడ్ చేసి ఒకదానికంటే పైస్థాయి యింకొకటి, దానికంటె పైస్థాయి యింకొకటి అనే అరేంజిమెంటు యిందులో చేయించడం జరిగింది. ఈ ఎక్జిక్యూటివ్ కమిటీని ఎక్స్‌పెరిమెంటు చేయాలను కున్నాము. కొంతకాలం వరకైనా దీనిని ఎక్స్‌పెరిమెంటు చేయకతప్పదు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని మేము చిత్తశుద్ధితో ఆశిస్తున్నాము. ప్రస్తుతం దీనిని తొలగించాలనే సవరణ అంగీకరించడానికి వీలులేదని మనవి చేస్తున్నారు. whichever is earlier అనేది చూస్తాను.

Shri Tenneti Viswanatham :—Then, Sir, May I ask whether he can add a proviso : "Provided that this Clause will be in operation for a period of five years.

Shri. P. V. Narasimha Rao :—No, Sir. That will again make it more ineffective.

Shri. T. V. S. Chalapathi Rao (*Vijayawada-South*) ;—There is a silght verbal alteration in any amendment.

After the words 'shall be held' the words 'once a year' instead of "once in a year" That is for sub-clause (3).

Sri P. V. Narasimha Rao :—Yes, Sir. దానిని మరింత clarify చేయడానికి ఆభ్యంతరం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—అట్లా అయితే sub-clause 4 అక్కర లేదనుకుంటాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— చలపతిరావుగారి అమెండుమెంటు ఒప్పుకుంటే 4సబ్‌క్లాజు ఉన్నట్లే. If he ceases to be a member, the question does not arise.

Sri P. V. Narasimha Rao :—In view of the amendment given by Dr. T. V. S. Chelapathi Rao and accepted by me, I now see that sub-clause 4 is rendered unnecessary. We will make the necessary amendments.

I move, Sir, that sub-clause (4) may be deleted and the other sub-clauses renumbered.

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"that sub-cl ause (4) may be deleted and the other sub-clauses renumbered."

The amendment was adopted.

Mr. Speaker :—The question is :

Add the following at the end of sub-clause (3) of clause.

"The Election of the Executive Committee shall be held once a year. The retiring member is eligible for re-election.

The amendment was adopted.

Sri A. Venkataramayya: - Sir, I beg to move :

To sub-clause (3) of clause 28 add the following proviso :

"Provided that the eldermen and the ex-officio councillors shall not be entitled to participate at such election."

Mr. Speaker :—The question is :

"To sub-clause (3) of clause 28 add the following proviso :

"Provided that the aldermen and the ex-officio councillors shall not be entitled to participate at such election".

The amendment was adopted.

Mr. Speaker :—The question is :

Add the following sub-clause (7) of clause 28.

"The Council, may, with the prior approval of the Government, elect two more committees consisting of not more than five members from among the councillors in accordance with the system of proportional representation by means of single transferable vote by secret ballot and assign the subjects as may be prescribed:'

The amendment was declared negatived.

Sri A. Venkateswara Rao pressed for a division.

The House divided thus : Ayes 40; Noes 83.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

Delete clause 28 and the words "Executive Committee" wherever they occur in the Act.

The amendment was negatived.

Mr. Speaker :—The question is :

"That clause 28 as amended do stand part of the Bill."

The motion was adopted and clause 28 was added to the Bill.

CLAUSE 29.

Sri A. Venkateswar Rao :—Sir. I beg to move:

Add the following as new sub-clause (6) of clause 29:

"The Secretary shall be subordinate to the council for the purposes of carrying the provisions of this Act".

Mr. Speaker:—Amendment moved.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు .—ఇదివరకు మునిసిపాలిటీలలో Executiv Officer పనిచేసేవాడు. ఇప్పుడు సెక్రటరీ వచ్చారు. My intention is that the Secretary should be subordinate to the Council and

the powers may be exercised by the Secretary. This is to avoid clash between the Seeretary and the Chairman or the Council or the Executive Committee. The Secretary must be subordinate to the Council. The Council will delegate the powers to the Secretary. ఆ ప్రకారం ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—ఆలోచించినతరువాత సెక్రటరీ ఉంటేనే బాగుంటుందని ఉద్దేశ పడ్డాము.

Mr. Speaker :—The question is :

Add the following as new sub-clause (6) of Clause 29.

"The Secretary shall be subordinate to the council for the purposes of carrying the provisions of this Act."

The Amendment was negatived.

Mr. Speaker : The question is :

"That clause 29 do stand part of the Bill".

The motion was adopted and clause 29 was added to the Bill.

CLAUSE 30.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— "Such rates" అంటే! "Not exceeding" అని వ్రాయక పోతే ఎట్లాగండి? "Not exceeding" అని వ్రాయించండి. ఇందాక special or selection grade ఒకటి లేదన్నారు కదా. అ term లేదన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :— అదేమీ లేదు, ఆసలు. వద్దు, వద్దు అని చాలామంది అన్నారు. ఈ మాటని తరువాత విశ్లేషించుకోవచ్చు. పోతే, అయితే

వ్వాము. ఒక్కొక్కచోట పెట్టుకోవచ్చు, పెట్టకపోవచ్చు, Council యొక్క పరిస్థితినిబట్టి చేయవచ్చు. అందుకని అది comprehensiveగా ఉంటే బాగుంటుందని:

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— Not exceeding a particular figure అని అనుకొన్నాము.

శ్రీ పి. వి. నరసింహారావు :— పెట్టాలని అనుకొన్నప్పుడు, not exceeding అని అనుకొన్నాము. కాని, పెట్టడమా వద్దా అనేది వారిని consult చేసి చేయవచ్చునని అది ఒక power తీసుకొన్నప్పుడు మళ్ళీ ఇందులో "not exceeding" అని ఎందుకు ?

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—ఆ power ఎవరు exercise చేస్తారు ? గవర్నమెంటు. మరి గవర్నమెంటుకు ఒక limit ఉక్కరలేదా ? Motor carకు ప్రతిచోట brake కావాలి.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇప్పుడు ఎట్లాగు councillorsను consult చేస్తూనే ఉన్నారు. అప్పుడైనా వాళ్ళు చెప్పుతారు, ఇంతకంటె మేము ఇవ్వలేమని.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— దీంట్లో కొంత లేడా ఉన్నది. ఇప్పుడు అక్కడ councillorsకు chairmanకుdiscriminate చేస్తున్నారు. అన్న మాట... Chairman ఏమీ ఆకాశంనుంచి పడిన మనిషి కాదు. Councillors నుంచి ఎన్నుకోబడుతున్నాడు. అందుకోసం, "other than the Chairman" అని Chairmanకు fix up చేస్తున్నాము. Councillorsకేమో consult చేసినతరువాత చేస్తామని అంటున్నామన్నమాట. ఆవిధంగా వేరు చేయడం బాగుండదు. అందరికి ఒకే పద్ధతి బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—Chairmanను మనము చేయడము లేదు. Chairmanకు గాని, Councillorsకు గాని, అందరికీకూడ Council యొక్క అభిప్రాయము తీసుకొన్న తరువాత, council యొక్క ఆర్థిక పరిస్థితిని గమనించిన తరువాత చేసేటటువంటి పరిస్థితి ఉంటేగాని ఇందులో Chairmanకు గవర్నమెంటు చేయడంగాని, councillorsకు council చేయడం గాని అటువంటి పరిస్థితి ఏమీ లేదు. అందరినికూడా Councilనుంచి వచ్చినతరువాతనే చేయడం జరుగుతుంది.

Sri P. V. Narasimha Rao :— It is an entirely new clause which replaces the clause that existed before. In

this new clause, we had given powers to the Governmet to fix the honorarium to the Chairman and conveyance allowance to members other than the Chairman.

Mr Deputy Speaker :— Conveyance allowance for him is not allowed ?

Sri P. V. Narasimha Rao :—No.

శ్రీమతి వి. కమలాదేవి.—ఈ salaries విషయంకూడా Regional Committeeలో change చేయడం జరిగింది.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు.—రీజనల్ కమిటీలో change చేశారు. నిన్ననో, మొన్ననో, మంత్రిగారు ప్రకటించారు రీజనల్ కమిటీ అమెండ్‌మెంట్స్ వప్పుకొన్నామన్నారు. అది "Municipalities with a population in last census not exceeding 30,000...

శ్రీ ఎ. వెంకట్రామయ్య.—ఒక క్లాజుతేవ్వ- అని చెప్పానను కుంటాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు.—లేదు.

శ్రీ ఎ. వెంకట్రామయ్య.— అన్నీ వప్పుకునేదానిలో 'salaries'లో, దానిలో difference ఉన్నదని చెప్పినట్లు గుర్తు. అయినప్పటికి amendment చేస్తున్నాము కాబట్టి వానివల్ల తప్పులేదు.

Mr. Deputy Speaker :— "For any municipality the Government may, after consultation with the council, sanction out of the municipal fund; payment of honorarium to the Chairman and conveyance allowance to every councillor other than the Chairman at such rates as may be prescribed.

శ్రీ వాన్నేటి విశ్వనాధం.— "For any municipality" అని మొదలు పెట్టాకేమిటి ? ఎట్లా సెంటెన్స్ ?

శ్రీ పి. వి. నరసింహారావు.—ఏమంటే— అన్ని మ్యునిసిపాలిటీలకు ఇవ్వాళ్ళనే అవసరం లేకుండా వారిని consult చేసినతరువాత—"వద్దు" అంటే "వద్దు" అని తీరుతుంటారు; దానికేముంది?

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— "For any municipality" అని సెంసెస్సులో మధ్యగా ఏమిటి ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అదంటూ రా ? చెప్పండి-ఎక్కడ పెట్టమంటారో ?

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—తెలంగాణా రీజినల్ కమిటీ ఒక అమెండుమెంట్ ఇచ్చినప్పుడు (interruption) నాకు ఇచ్చిన కాగితములో : "may appoint one or more" అని ఉన్నది.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—వారు సబ్-కమిటీలో ఉన్నారనుకుంటాను.

Sri A. Venkateswara Rao :—No, I was an invitee.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—సబ్-కమిటీలో ఉన్నప్పుడు 'మీరు మూవ్ చేయండి' అని అడిగితే 'మేము మూవ్ చేయడం బాగుండదు, గవర్నమెంటు తరువాత మూవ్ చేయండి' అనడం, మేము తగ్గిస్తున్నాము అనేదికూడ ఆక్కడ జనరల్‌గా మాట్లాడుకున్నాము— అని అనుకుంటామా నేను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు వప్పుకుంటారా ?— అని—

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—ఇప్పుడు వప్పుకున్నాక దానికి వ్యతిరేకంగా ఇక్కడ పోవాలంటే గవర్నరు వద్దకు పోవాలి.

Mr. Deputy Speaker: The House now stands adjourned to meet again at 4 p. m. today.

The House then adjourned till Four of the Clock.

The House re-assembled at Four of the Clock.

(*Mr. Deputy Speaker in the Chair*).

CLAUSE 54.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, ఆనరబిలియుకమిటీనుంచి నిన్న రీజినల్ కమిటీలో ఒకటి ఒప్పుకొన్నారు. ఒప్పుకొన్న భాగాన్ని రెండవరకంగా తీసుకువచ్చారు. గవర్నమెంట్ తలచుకొన్నట్లయితే గూల్సులో ఎంత ప్రిస్క్రయిబ్ చేయాలి అనేది పెడతామని అన్నారు. ఒకవేళ గవర్నమెంట్ తలచుకోకపోతే? తలచుకోకపోవచ్చుకదా. ఆ పరిస్థితి ఉండవచ్చును. కనుక రీజినల్ కమిటీలో ఒప్పు

కొన్న భాగాన్ని మీరు అలాగే ఉంచండి. దానిని మళ్ళీ ఎందుకు పంపిస్తున్నారు? ఒకవేళ ఆడేగతుక అయినట్లయితే– రీజినల్ కమిటీ ఒప్పుకొన్న దానిని అసెంబ్లీ ఒప్పుకోకపోతే– Naturally, it must be referred to the Governor. లేకపోతే ఏమీ లేదు. ఇక్కడ ఒప్పుకొంటే సరిపోతుందికదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—రీజినల్ కమిటీ ఎట్లా పాస్ చేసిందో అట్లానే వచ్చిందా, లేదా, ఇది ?

శ్రీ పి. వి. నరసింహారావు.—వచ్చింది. వస్తే దానికి అమెండ్‌మెంట్ తీసుకువచ్చాము; అంతే.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—వెంకటేశ్వరరావుగారు చెప్పింది ఏమంటే– రీజినల్ కమిటీకి యీ హౌస్ డెసిషన్‌కు డిఫరెన్స్ ఉంటే, గవర్నర్ దగ్గరకు వెళ్తుంది అని. వెళ్ళటంవల్ల ఏమీ ప్రయోజనంలేదు. వెడుతుంది; గవర్నర్ ఏమి చెబితే అది వారు ఒప్పుకొంటారు.

మిస్టర్ డిప్యూటీస్పీకర్.— యూజ్ ఇట్ ఈజ్. గవర్నమెంట్ అమెండ్‌మెంట్ ఎట్లా ఉన్నదో అది వప్పుకోకపోతే మీ అమెండ్‌మెంట్ పెట్టవలసి వస్తుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం.— గవర్నమెంట్ అమెండ్‌మెంట్ కన్నా మేము చెప్పింది బాగుందికదా ?

మిస్టర్ డిప్యూటీస్పీకర్.—అది వారు ఒప్పుకోలేదుకదా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం.—ఒక ఎగ్రిమెంటు ప్రకారంగా వెడితే బాగుంటుంది. ఆల్టర్‌నేటివ్‌గా, ఒకటి వారిది, ఒకటి మాది ఒప్పుకొంటే బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు.—అక్కడ కూడ ఆనము. అసలు గవర్నమెంట్ అమెండ్‌మెంట్ ఏ స్వరూపంలో వచ్చిందో అక్కడ మేము చెబితే ఏమి అన్నారు ?— కావలసివస్తే మీరు అక్కడ తెచ్చుకోండి; మాకెందుకు యీ అపకీర్తి ? వాళ్ళు ఏదో ఇస్తే మేము వద్దన్నామనే అపకీర్తి రీజినల్ కమిటీకి ఎందుకు అన్నమాట వచ్చిందికనుక, అక్కడ మేము తీసుకొనిరాలేదు. ఇక్కడ తీసుకు వచ్చాము; అంతే.

Mr. Deputy Spaaker :— I shall put the amendment No. 55 to vote.

The question is :

"For sub-clause (1) of clause 54 substitute the following :

'There shall be paid to the Chairman honorarium at such rate as may be fixed by the Council from time to time, not exceeding Rs. 100/- per mensem in respect of a third grade municipality, Rs. 150/-per mensem in respect of a second grade municipality, Rs. 200/- per mensem in respect of a first grade or special grade municipality and Rs. 250/- in respect of a selection grade municipality.

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"For sub-clause (1) of Clause 54 substitute the following :—

'There shall be paid to the Chairman honorarium at such rate as may be fixed by the council from time to time not exceeding Rs. 100/- per mensem in respect of a third grade municipality, Rs. 200/-per mensem in respect of a first grade or special grade municipality and Rs. 250/- in respect of a selection grade municipality.' "

The amendment was negatived.

Mr. Deputy Speaker :— The question is :

"Add the following proviso at the end of sub-clause (2) of Clause 54 :

'Provided the Councillor shall attend any meeting of the council or the Executive Committee held in a month.' "

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"Delete clause 54.".

The amendment was negatived.

Mr. Deputy Speaker :-The question is :

For sub-clause (1) of clause 54 substitute the following:

There shall be paid to the chairman honorarium at the following sates :

Third or second grade municipality	Rs. 100/-
First grade	Rs. 150/-
Special or sclction grade	Rs. 200/-

The amendment was regatived.

Mr. Deputy Speaker :—I shall put Government's amendment to vote. The question is :

"For clause 54 substitute the following :—

'54. Payment of Honorarium to Chairman and conveyance allowance to councillors.

For any municipality the Government may, after consultation with the council, sanction out of the municipal fund, payment of honorarium to the Chairman and conveyance allowance to every councillor other than the Chairman, at such rates as may be prescribed. "

The amendment was adopted.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 54, as amended, do stand part of the Bill-"

The motion was adopted.

Clause 54 was added to the Bill.

CLAUSES 55 to 58

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 55 to 58 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 55 to 58 were added to the Bill.

CLAUSE 59

Sri T. Viswanatham :—Sir, I beg to move :

"For clause 59 substitute the following : —

'The Goveroment shall constitute a municipal judicial tribunal presided over by a senior district judge.'

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri A. Sarveswara Rao .—I beg to move :

"In sub-clause (1) of Clause 59 delete the words 'either *suo motu or*'

Sri V. Satyanarayana :- Sir, I beg to move:

'In sub-clause (1) of clause 59 delete the words "either suo motu'

Mr. Deputy Speaker :— Amendments moved.

శ్రీ పైన్నేటి విశ్వనాధం :—ఇక్కడ సెక్షన్లు కొన్ని తీసివేసి క్రొత్త sections పెట్టి నట్లయితే మనం ఈ Act యింత సమగ్రంగా చేసినందుకు ఒక రాణింపు వస్తుంది. లేకపోతే పాత పద్ధతినే ఉన్నవన్నీ అక్కడ పెట్టినట్లయితే మనం ఏదో క్రొత్త Act చేసినట్లుగా ఉండదు. Appeal కింద గవర్నమెంటుకు అనేక matters వస్తూ ఉంటాయి. మునిసిపల్ సంబంధమైన judicial tribunal ను appoint చేయాలని ఒక సెక్షన్ ఉండాలి. గవర్నమెంటుకు ఎక్కడెక్కడైతే powers ఉన్నాయో discretionary powers లేకపోతే appllete powers, revisional powers వాటి విషయమై వచ్చినప్పుడు గవర్నమెంటుకు application పెట్టుకోవడం కన్నా judicial tribunal కు పెట్టినట్లయితే బాగా ఉంటుందని దీనియొక్క భావం. అందుచేత కొన్ని sections తీసివేసి క్రొత్త సెక్షన్స్ ప్రవేశపెడుతున్నాను. దానివల్ల Frame of the Bill వేరే అవుతుంది. Frame of the amendment ఒక్కొక్కటే చూపినట్లయితే తెలియకపోవచ్చు అని మంత్రులు అన వచ్చును.ఇదంతా కష్టపడి చెపుతున్నాడు time కూడా లేదుగదా ఒప్పుకుంటామా చేస్తామా! Executive గా యిక్కడ authority లో ఉన్న వాళ్ళం judicial tribunal పెట్టి self denying ordinanee pass చేసుకుంటాము అని మంత్రులు అనుకోవచ్చు. అయినప్పటికి నావిధి అది ఇవ్వాళ చెప్పినట్లయితే ఆధమం లేపటికి అయినా "సర్వం సన్నద్ధమాపొన్నతు" అని మంచిబుద్ధి పుడుతుందని. అందుచేత ఈ clause 59 తీసివేసి Government shall constitute a Municipal Tribunal presided over by a Distsict Judge. తరువాత మిగిలినవన్నీ వస్తాయి. ఏవేవి అయితే యిప్పుడు గవర్నమెంటు దగ్గరకు రావలసి వస్తుందో అవన్నీకూడ అక్కడకి రావడానికి ఇప్పుడు silent గా ఉన్నది. అందుచేత యావన్మందికూడ ఒప్పుకోవలసి ఉన్నది.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—Select committee లో కూడా discussions జరిగినాయి. చాల జాగ్రత్తగా పరిశీలించడం జరిగింది. కాబట్టి దీనినే ఒప్పుకుంటే బాగా ఉంటుంది. వారిని withdraw చేసుకోమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—Clause 59 లో అయినా సరే ఆమేరకు అయితే వెళ్ళలేము అంటున్నారు. ఈ రోజులలోకూడ clause 59 లో *suo motu* అనే పదం తీసివేసినట్లయితే కొంతవరకు బాగా ఉంటుంది. ఎక్కడో 15, 20 వేల మందితో కూడిన ఆ మునిసిపాలిటిని 3½ కోట్ల జనాభాను యింత పెద్దలు

ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం వారు, చేసిన తీర్మానాన్ని cancel చేయడం అన్నట్లయితే పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం తప్ప మరేమీకాదు. గవర్నమెంటు తరపున సెక్రటరీ ఉన్నారు. అక్కడ ఏదైనా వంచిపని జరగకపోతే ఆయన report చేస్తాడు. Chairman report చేయవచ్చు. Councillor report చేయవచ్చు. ఇంతమంది అక్కడ ఉండగా ఎవరిమీద విశ్వాసం లేకుండా ఒకచిన్న తీర్మానాన్ని Secretariat లో యిక్కడ కూర్చుని రద్దుచేయాలి అనడం మంచిది కాదు. అది ప్రభుత్వానికి ఏమాత్రం credit కాదు. తమకుతాముగా స్వతంత్రించి ఆతీర్మానాన్ని రద్దు చేస్తాము అనేది చూడడానికి కూడ యింపుగాలేదు. కనీసం ఆ పదం అయినా తీసివేయడానికి అంగీకరించమని నేను suggest చేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య:— ప్రభుత్వంలో వున్నటువంటి Secretariat Municipal Administration ఆతీర్మానాన్ని పరిశీలించేదానికోసం ఉన్నదే కాబట్టి అలాంటి పరిస్థితి వచ్చినప్పుడు, ఎప్పుడో ఒక తడవ యిది వస్తుంది. 3,40,00,000 ప్రజానీకాన్ని పరిపాలన చేసే టటువంటి Secretariat వేయగా ఉండవచ్చు కాని యిది దానికి సంబంధించినది కాబట్టి తీసి వేయడానికి వీలులేదని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి. విశ్వనాధం ;—Local administration అని self government యివ్వడానికి అని 1882 సంవత్సరంలో ప్రజలకు రాజ్యం ఏర్పాటు చేద్దాము అనుకొన్నది. 82 సంవత్సరాలు అయినతరువాత యిది యిప్పటికి వచ్చినది. అప్పుడు ఈ మోస్తరుగానే మమష్యులను అట్టేపెట్టి వారు చేసినదల్లా రద్దుచేయడానికి యిక్కడ హక్కు ఉంచుకొన్నారు ఈరోజునకూడా అదే హక్కు ఉంచుకోవడం న్యాయంకాదు. పూర్వం సుబ్బారెడ్డిగారు చాలరోజులు నెల్లూరులో మునిసిపల్ చైర్మన్‌గా ఉన్నారు. అప్పటికి యిప్పటికీ మనం ఎంతో advance అయ్యాము గాని, Municipal Councils మాత్రం advance కావడం లేదు.

"may cancel any resolulion passed, order issued. or licence premission granted, or.....prohibit the doing of any act which is about to be done or is being done, in pursuance or under colour of this Act....."

ఇన్ని powers వారు అట్టేపెట్టుకుంటే యిది local administration అవుతుందా. ఒకమారు ఆలోచించండి. 30 ఏళ్ళ క్రిందట, 40 ఏళ్ళ క్రిందట మేము చైర్మన్‌లుగా ఉన్నప్పుడు ఏ అవస్థలో ఉన్నామో యిప్పుడు క్రొత్తగా chairman అయినటువంటి వారికి కూడ యిదా మీరు యిచ్చేటటువంటిది 1964 gift అని నేను అభినుతిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Municipal council చేసిన తీర్మానాన్ని రద్దుచేసే అధికారం రాష్ట్ర గవర్నమెంటులో ఉంచుకుంటే జరిగింది ఏమిటంటే— మోతీలాల్ నెహ్రూ గారు ఒకమారు గుంటూరు వచ్చారు. 1922 వ సంవత్సరంలో no tax campaign movement లో వచ్చారు. అప్పుడు నడింపల్లి నరసింహారావుగారు చైర్మన్. ఆయన వస్తే సన్మానం చేయడానికి తీర్మానం చేశారు. తీర్మానం చేస్తే వెంటనే కలెక్టరు మీరు సన్మానంగాని, సన్మానపత్రం గాని యివ్వడానికి వీలులేదు. మిమ్మల్ని ఎందుకు cancel చేయకూడదు అన్నారు. నరసింహారావుగారి సంగతి తెలుసు. అప్పుడు జాతీయయోధ్యమ ప్రభావం బాగా ఉన్నది. వెంటనే meeting పెట్టారు. ఆయన అడిగింది ఒకటి. నన్ను అవతల గవర్నమెంటు కాదని అంటున్నది. దానిని veto చేసేవాళ్ళు ఎవరైనా ఉండే టట్లయితే నేను వెంటనే ఒప్పుకుంటాను అన్నారు. అప్పుడు మోతీలాల్ నెహ్రూ గారు చెప్పారు. నేను కాంగ్రెసు వాణ్ణిగా చెపుతున్నాను. ఆ గవర్నమెంటు చేసినది veto అంటున్నాను కనుక నిన్ను accept చేశాను అన్నారు. ఆ situation మళ్ళీ create చేయాలని ఈ గవర్నమెంటుకు ఉన్నదా ? ప్రజా స్వామికం మనం కోరుతున్నప్పుడు opposition కూడ ఉంటుంది. వాళ్ళు చేసిన political resolutions గాని ఒకవేళ defalcation misappropriation ఉంటే వాటికి కావలసినది చేయనే చేయవచ్చు. అనేక సందర్భాలలో justice party అధికారంలో ఉండగా గుంటూరు మునిసిపాలిటీ గాని జిల్లా బోర్డుగాని ఏ తీర్మానం చేసినా రద్దుచేయడానికి ప్రయత్నిస్తూ కూర్చుండేది. ఎవరైనా వస్తే సన్మానం చేస్తే రూపాయి ఖర్చుచేస్తేకూడ ఆక్ష్యంతరం పెట్టారు. Political గా ఉండే టటువంటి పరిస్థితి ఏమాత్రం వీలుకాకుండా తమచేతి క్రిందనే ఉండాలని వీళ్ళను త్రొక్కి పారేయడానికి ప్రయత్నించడం ఏ మాత్రం మంచిది కాదు. అందువల్ల వెంకట్రామయ్య గారు

Mr Deputy Speaker :—He has not accepted.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మీకే ముందు చెబితే ఎలా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇన్ని ఉపన్యాసాలు, ఉదాహరణలు యిచ్చి...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఉదాహరణలు యివ్వకపోతే యివన్నీ ఎందుకు ? ఇవ్వాళ democracyలో మనం...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఎన్నో clauses ఉన్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—76 క్లాజులు ఉన్నాయి. ఉండ బట్టే మనం యిక్కడ ఉన్నాము. లేకపోతే ఎందుకు ఉంటాము. క్లాజులు లేక పోతే యిందాకనే వెళ్ళిపోయేవాళ్ళం యింటికి. పాయంత్రం meeting ఉండేది కాదు. చాల ప్రధానమైన political విషయం. స్వతంత్రం యిచ్చాము అంటారు. స్వతంత్రం యివ్వలేదు. Politicalగా hold చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అది యింతవరకు చేసినది తప్పు అని Justice partyని ఆనేక మార్లు ఖండించాము. ఆ అధికారం మీకు ఉండడము తప్పు అని చెప్పాము. అట్లాంటప్పుడు democraticగా వాళ్ళకు యిస్తున్న హక్కులకు, యింత advance అయి పంచాయితీ రాజ్యం అని, decentralization of democracy అని అంటూ, decentralization పోయి centralization కోసం, వారు చేసినటువంటి స్వతంత్రం ఏదైనా ఉన్నట్లయితే, లేకపోతే missappropriate చేసిన తప్పు అట్లాంటిది ఉండేటట్లయితే ఖచ్చితంగా దానిని oppose చేయమనండి. దానికి ఎవరికీ ఏమి అభ్యంతరం లేదు. అట్లాంటిది వచ్చినప్పుడు చూస్తారు. అసలు ముందు resolution రద్దు చేస్తారా ! అధికారం అంతా కలెక్టర్ చేతికి యిస్తారా ! ఆతర్వాత యిది గవర్నమెంటు చేతిలో పెట్టుకుంటారా ? ఇది ఏమి ప్రజాస్వామ్యం ? మనం ముందుకు వెడుతున్నామా ? వెనక్కు వెడుతున్నామా ? లేక అధికారం ఉన్నవారు పైనుండి క్రిందివరకు తమయొక్క మాట వినడానికి అధికారాన్ని తమయొక్క చేతిలో పెట్టుకుంటున్నారా ? అయితే అప్పుడు ప్రిపైక్రిబ్డు డెమోక్రసీ ఆయిలు జరుపుతున్నామని చెప్పుకునండి. మంత్రిగారికికూడా తెలుసు. మునిసిపల్ కౌన్సిలులో వుండగా వీర్మానాలు రద్దు అవుతూవుంటే ఏ విధంగా బాధ పడ్డారో వారికే జ్ఞాపకం వుండి వుంటుంది. ఒక్కసారి తాము జ్ఞాపకం చేసుకుని, మాకుకూడా జ్ఞాపకం చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మంత్రిగారి సమాధానం ఏమిటి ?

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—నేను ప్రత్యేకంగా చెప్పవలసినది ఏమీ లేదండి.

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) of clause 59 delete the words 'either *suo moto* or'."

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) of clause 59 delete the words 'either *sou motu*',"

The amendment was declared negatived.

Sri A. Venkateswara Rao pressed for a division.

The House divided :

Ayes : 24; Noes : 51; Neutrals : 1.

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"For clause 59 substitute the following :–

'The Government shall constitute a municipal judicial tribunal presided over by a senior district judge'."

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 59 do stand part of the Bill".

The motion was adopted.

Clause 59 was added to the Bill.

CLAUSE 60.

Sri Tenneti Viswanatham :—I beg to move :

"For clause 60 substitute the following :

'(a) If in the opinion of atleast seven municipal councilors in the case of First and Special grade municipalities or three municipal councillors in the case of other municipalities, the administration of municipality is oppressive or unfair or is in violation statutory provisions they may apply to the municipal judicial tribunal which shall decide the application: if the application is allowed, the order of the court shall be enforced as a decree of the court.

(b) Provisions of civil procedure code shall apply to the hearing and disposal of applications'."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri A. Venkateswara Rao :—Sir, I beg to move :

"Delete Clause 60"

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri A. Venkateswara Rao :—Sri, I beg to move :

"In sub-clause (1) of clause 60 for the words: 'wilfully omits..... issued thereunder'., substitute the words : is responsible for missmanagement or misapplication or misappropriation of municipal funds'."

Mr. Deputy Speaker:—Amendment moved.

Sri A. Venkateswara Rao :—Sir, I beg to move :

"In sub-clause (3) of clause 60 for the words 'election' substitute the words 're-election'."

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri A. Sarveswara Rao :—Sir, I beg to move :

Add the following at the end of sub-clause (3) of clause 60 :

'or the expiry of six months from the date of the removal whichever is earlier'.

Mr. Deputy Speaker :—Amendment moved.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— రిజల్యూషన్‌ను, లైసెన్సును, చివరికి చైర్మన్‌ను రద్దుచేయడానికి అధికారం పెట్టుకున్నారు. ఇన్ని పెట్టుకున్నప్పటికి, వారికి మనసులో సంతృప్తి కలగలేదు. ఇందులో ఏమి వ్రాశారు ?— They may remove any Chairman like a piece of soiled cloth.

.who in their opinion wilfully omits or refuses to carry out or disobeys the provisions of this Act or any rules, by-laws, regulations or lawful orders issued..."

ఆ అధికారం తీసుకోవద్దని నేను మనవి జేస్తున్నాను. ఎందుకంటే— కంపెనీస్ ఆక్టులో ఒక ప్రొవిజన్ వున్నది. ఎప్పుడైనా యీ మోస్తరుగా జరిగితే— మేనేజింగ్ డైరెక్టర్సుగాని, కంపెనీ మేనేజిమెంటుగాని అప్రెసివ్‌గాగాని, అన్ ఫెయిర్‌గాగాని రూల్సును వయొలేట్ చేస్తే— దానికి సంబంధించి వేరే ఒక సెక్షన్ వున్నది. దానికింద చర్య తీసుకోవచ్చు. అదేవిధంగా, యింతాక నేను చెప్పినట్లుగా, జ్యుడిషియల్ ట్రిబ్యునల్‌గా అయిదారుగురు కౌన్సిలర్స్‌తో, యిక్కడ యీ మోస్తరుగా disobey చేస్తున్నాడు; లేక గవర్నమెంటు యిచ్చిన ఆర్డర్స్‌ను obey చేయడం లేదు అని అంటే పెటిషన్ పెట్టవచ్చు. ఆ జ్యుడిషియల్ డెసిషన్ డిక్లేమోస్తరుగా ఎన్‌ఫోర్స్ చేసుకోవచ్చు. అట్లా అయితే డెమాక్రసీ అవుతుందిగాని, వారు చేసిన తీర్మానాలు రద్దుచేసి, చైర్మన్‌ను తీసిపారేసి, వైస్ చైర్మన్‌ను తీసిపారేసి, అంత మందినీ తీసివేయడానికి అధికారం చేతిలో పెట్టుకొనడం ఏమీ బాగాలేదని మనవి జేస్తున్నాను. 'Who wilpully disobeys' అన్నారు— disobeying the provision అని అయినా కాదు. భాష అయినా మార్చారుకాదు తర్వాత. There is nobody to disobey the provisions; disobeying the provisions of this Act dis-obeys the by-laws; dis-obeys the regulations దానికి కారణం ఏమిటి ? అధికారమే ప్రధానంగా వున్నదితప్ప మిగిలిన బొచ్చిత్యానికి ప్రాధాన్యత లేదు. అయితే వారు ఒప్పుకోవడం లేదుగదా మీరు పడే పడే ఎందుకు చెప్పడం అనవచ్చు. వారు ఒప్పుకునేవరకూ చెప్పడం మా ధర్మం. వారికి త్రోవ సరిగా కనబడనప్పుడు మేము దీపం పెట్టి చూపుతున్నాం. మీరు వెడుతున్న త్రోవ ఆటోక్రసీ అని చెప్పడం మా ధర్మం. అందుచేత దానిని తీసివేయవలసిందిగా కోరుతున్నాను. దీనికి సూత్రమైన మార్గం ఏమిటంటే— 60వ సెక్షనును డిలిట్ చేయవలసిందిగా, నేను ఏదయితే అమెండుమెంటు పెట్టానో దానికి వారు 'yes' అంటే చాలు. మూడక్షరాలు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—విశ్వనాథంగారి అమెండుమెంటును, వారు చెప్పిన pointsను బలపరుస్తున్నాను. ఆ సెక్షన్‌లో ఎన్నో అధికారాలు తీసుకున్నారు. రిజల్యూషన్, ఆర్డర్‌ను, లైసెన్సు ఏది వచ్చినప్పటికి కాన్సిల్ చేసే అధికారం తీసుకున్నారు. అంతేగాక 64 సెక్షలో యింకా ఏమన్నారంటే— Government's power to take action in certain cases. అంటే, ఎక్కడయినా, ఏదయినా డైరెక్షన్ యిస్తే ఆ డైరెక్షన్ పాటించకపోతే అలా

పాటించేందుకుగాను యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ఒక వైపున రిజల్యూషన్ పాస్ చేస్తే. మీరనుకున్నట్లుగా అది రాకపోతే దానికి సంబంధించి సెక్షన్ 160 క్రింద మీకు అధికారాలున్నవి. ఇలా పెట్టడానికిగల కారణమేమిటి ? వారికి గిట్టనివారెవరైనా వుంటే, వారి రాజకీయ అభిప్రాయాలకు అనుగుణ్యంగా ఎవరైనా లేకపోతే ఆ చైర్మన్‌నుగాని వైస్ చైర్మన్‌ను తీసివెయ్యడానికి పెట్టుకున్న సెక్షన్ యిది. ఇదేదో సదుద్దేశంతో చేస్తున్నది కాదు. వారిని తీసివెయ్యడంవల్ల మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అంతా స్వర్గతుల్యం అయిపోతుందని అనుకోడానికి వీల్లేదు. కేవలం రాజకీయంగా ఆలోచించి, ఆ ఆయుధాన్ని తమ చేతిలో వుంచుకొనడానికి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్నపని. ఇంకొక విషయం కూడ యీ సందర్భంలో చెప్పవలసి వున్నది. కౌన్సిల్‌ను రద్దుచేయడానికి, ఎగ్జిక్యూటివ్ కమిటీని రద్దు చేయడానికి అధికారం తీసుకున్నారు గదా ! అటువంటప్పుడు చైర్మన్, వైస్ చైర్మన్‌ను తొలగించే అధికారంకూడా ఎందుకు తీసుకోవలసి వస్తున్నది ? ఒక చైర్మన్ వారికి అనుకూలంగా లేకపోతే, 2/3వ వంతు మెజారిటీ వారికి అనుకూలంగా లేకపోతే ఆ చైర్మన్‌ను తీసిపారెయ్యడానికి, ఎగ్జిక్యూటివ్‌ను తీసిపారెయ్యడానికి, కౌన్సిల్‌లో అభిప్రాయ భేదాలు సృష్టించి ఆ రకంగా వుపయోగించుకొనడానికిగాను ఉద్దేశపూర్వకంగా యిది యిందులో పొందుపరచబడింది. ఇంత అధికారం తమ చేతిలో పెట్టుకొనడం మంచిది కాదు. కనీసం యీ క్లాజును డిలిట్ చేయడానికైనా ఒప్పుకుంటారని మేము ఆశిస్తున్నాము.

శ్రీ కె. యల్. నరసింహారావు :—ఈ సెక్షన్ డిలిట్ చెయ్యమని మా డిమాండు. ఆ అవసరాన్నిగూర్చి విశ్వనాథంగారు, వెంకటేశ్వరరావు గారు చెప్పారు. ఇందులో సబ్-సెక్షను 3 చూస్తే యింకా అధ్వాన్నంగా ఉన్నది. ప్రభుత్వం తన ఇష్టంలేని వ్యక్తిని ఏదో పేరుపెట్టి అతను మళ్ళీ elect కావడానికి వీలులేదనే పద్ధతిని తీసుకువస్తున్నది. ఒకవేళ కౌన్సిల్ మెజారిటీతో తప్పుచేస్తే కౌన్సిల్‌ను రద్దుచేయడానికి అవకాశం వారికి ఉన్నది. అంటే మెజారిటీ అతనివెంట వుంటే 'మీరు చెప్పినవారిని వారు పెట్టుకుంటేతప్ప యింకొకరిని వుండనివ్వము' అని బెదిరించడానికి యీ సెక్షన్ వుపయోగపడుతుందన్నమాట. కనుక దీనిని ఒప్పుకొనడం పూర్తిగా అన్యాయం, అక్రమం అవుతుందని, దానిని డిలిట్ చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—జనరల్ డిస్కషన్‌లో యీ విషయాలన్నీ చెప్పడం జరిగింది. ఇందులో సెక్షన్ 60 నుండి 64 వరకు వారు అడగటం నేను కాదని చెప్పడం జరుగుతూ వుంటుంది. ఒప్పుకోవడం సాధ్యం కాదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— ఎందుకు వుండాలని వారు అనుకొంటున్నారో వివరిస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :— జనరల్ డిప్యూటీ మేనేజర్ నా జవాబులో అభ్యంతరపెట్టిన విషయాలు యివి అని పది నిముషాలు చెప్పాను. నేను చెప్పిన విషయాలు అందరికీ గుర్తుంటాయి కాబట్టి యిప్పుడు చెప్పవలసిన అవసరం లేదని భావిస్తున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) of clause 60 for the words 'wilfully omits... issued thereunder.', substitute the words 'is responsible for mismanagement or misapplication or misappropriation of municipal funds."

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (3) of clause 60 for the word 'election substitute the word 'reelection'."

The amendment was negatived.

Mr. Deputy Speaker .—The question is :

"Add the following at the end of sub-clause (3) of clause 60 :

'or the expiry of six months from the date of the removal whichever is earlier'."

The amendment was negatived.

Mr. Deputy Speaker ::—The question is :—

"For clause 60 substitute the following :

'(a) If in the opinion of at least seven municipal councillors in the case of First and Special grade municipalities or three municipal councillors in the case of other municipalities, the administration of the municipality is oppressive or unfair or is in violation statutory provisions they may apply to the municipal judicial tribunal which shall decide the application; if the application is allowed, the order of the court shall be enforced as a decree of the court.

(b) Provisions of civil procedure code shall apply to the hearing and disposal of the 'applications'."

The amendment was negatived.

Mr. Deputy Speaker :— The question is :

"Delete clause 60".

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 60 do stand part of the Bill".

The motion was declared to have been adopted.

Sri K. L. Narasimha Rao pressed for adivision.

శ్రీ కె. ఎల్: నరసింహారావు :— ఈ 5 సెక్షనులవరకు మంత్రిగారు చెప్పవలసింది ఏమీ లేదన్నారు. మేము చేయగలిగిందికూడ ఇంతకంటే— ఓటింగు కోరడం కంటె— ఏమీ లేదు.

The House divided :

Ayes : 52; Noes : 22; Neutrals : Nil.

The motion was adopted.

Clause 60 was added to the Bill.

CLAUSE 61.

Sri A. Venkateswara Rao :—Sir, I beg to move :

1. In sub-clause (1) of clause 61 delete the words : 'may and',

In sub-clause (1) of clause 61 for the words 'votes of not less than two-thirds of the strength' substitute the words 'simple majority vote'

Delete the proviso in sub-clause (1) of clause 61 ?

In sub-clause (2) for the words 'one year' substitute the words 'two years'.

Mr. Deputy Speaker :—Amendments moved.

Sri A. Sarveswara Rao :—Sir, I beg to move :

"Delete the proviso to sub-clause (1) of clause 61".

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri Tenneti Viswanatham :—Sir, I beg to move :

"Delete clause 61"

Mr. Deputy Speaker :—Amendment moved.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, వారు ఒక రిజల్యూషను తీసేయడంతో సంతృప్తి పడలేదు. చైర్మను, వైస్ చైర్మనులను తీసేయడానికి అధికారం పెట్టుకోవడంతో సంతృప్తి పడలేదు. ఎక్జిక్యూటివ్ కమిటీకికూడ ప్రమాదం తెచ్చారు. మేము అసలు ఎక్జిక్యూటివ్ కమిటీయే వద్దన్నాము, ఇతర కమిటీలు తెస్తే ప్రజాస్వామికంగా వుంటుంది. అనేక సమస్యలు వుంటాయి కాబట్టి ఏదో ఒకటి విచారణ చేయడం బాగుండదు అన్నాము. చివరకు అది వుంచుకున్నారు. దానిని రద్దు చేయడానికికూడ సర్వాధికారాలు వుంచుకున్నారు. ఇది న్యాయం కాదు.

".....recommended by a resolution of the council passed at a special meeting called for the purpose and supported by votes of not less than two-thirds of the strength of the council as on the date of the meeting..."

Government has power to dissolve executive committee

ఎక్జిక్యూటివ్ కమిటీని నో కాన్ఫిడెన్సు మోషను ద్వారా తీసేసే పద్ధతి మంచిదికాని, ఇది ప్రభుత్వం చేతిలో పెట్టుకోవడం మంచిదికాదు. చైర్మనును తీసేయడానికి నో కాన్ఫిడెన్సు మోషను వున్నట్లుగానే ఎక్జిక్యూటివ్ కమిటీనికూడ 2/3 మెజారిటీలో.....ప్రభుత్వం చేతిలో వుండకుండా ఎక్జిక్యూటివ్ కమిటీకే వదలడం చాల మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఎక్జిక్యూటివ్ కమిటీ జీవితం ఒక్క సంవత్సరమే. ఒక్క సంవత్సరం తరువాత మళ్లా ఎట్లాగూ ఎన్నుకోబడాలి. దీనిని తీసేయడానికి కూడ అధికారం కావాలని ఎందుకు కోరుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ ఒక్క సంవత్సరంలోను తలక్రిందులయ్యేది ఏమిటి ? దీనిమీద అయినా సరే ఆ కబంధ హస్తాలు పడకుండా చూడాలి. వెంకటరామయ్యగారు మళ్లా మునిసిపల్ చైర్మనుఅయి, చిక్కులలోకి వస్తేరావచ్చు. కాబట్టి, దీనినైనా వదలాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా, యీ విషయంలో ప్రభుత్వం పొరపాటు చేసినట్లు కనుపిస్తోంది. ఇదివరకు 5 సంవత్సరాల జీవితం కల్పించారు. ఇప్పుడు ఒక సంవత్సరానికి దించారు. అప్పుడు 5 సంవత్సరాల వరకు బాగా పరిపాలించ లేమోనని అధికారం తీసుకుంది. ఆ పాత అలవాటు ప్రకారమే, ఇది మరచిపోయి వుంటారు. ఇప్పుడు ఒక్క సంవత్సరమే కనుక ఆ అధికారం వదలుకోవడం మంచిది. తెనాలి నెల్లూరు మునిసిపాలిటీలను అద్భుతంగా పాలించినవారు — దీనికి యీ అపవిత్రత కలుగ జేయడం మంచిదికాదు.

శ్రీ ఎ. వెంకటరామయ్య :—అపోజిషను లీడరుగారు చెప్పినట్లుగా నేను మునిసిపల్ చైర్మను అయినప్పటికీకూడ ప్రజాస్వామిక సూత్రమైన దీనికి తలొగ్గి వుండాలనే — ఇది చక్కగా ఆలోచించి చేసినది కాబట్టి ఏపరిస్థితులలోకూడ అది అంగీకరించడానికి వీలులేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఎక్జిక్యూటివ్ కమిటీ ఆల్‌మోస్ట్ అడ్ హాక్ కమిటీ. ఒక సంవత్సరం వుండి పోయేది కదా.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—కాన్సిలు రికమెండేషనుకూడ అక్కరలేదు. లేకపోయినాకూడా తీసేయవచ్చు. ప్రభుత్వంనుంచి వచ్చే తాఖీదులు — డైరెక్టరు నుంచి రీజినలు డైరెక్టునుంచి వచ్చేవి శాశ్వతు లంకెవేసినట్లు—ఆవు మేతకు వెళ్లినప్పుడు రెండుశాళ్ళ మధ్యన కర్ర కడతారు కొంతమంది. ... ఆ మాదిరిగా 1964లో మనం లెజిస్లేషను పాస్ చేస్తుంటే — అందులోను మా మిత్రులైనవారు మంత్రిగాఉండి యీవని చేస్తుంటే నాకు చాల కష్టంగావుంది. ఇప్పుడైనా పునరాలోచించాలని కోరుతున్నాను.

Sri P. V. Narasimha Rao :—It has to work from day to day. ఒక్క సంవత్సరమైనా మిస్‌బిహేవ్ చేసేవారిని ఆట్లాగే వుంచితే యిబ్బంది వస్తుంది ఎక్జిక్యూటివ్‌కు అంకుశంలా వుండవలసిందే, లేకపోతే కష్టమవుతుంది

నెలకు మూడునాలుగు సార్లు సమావేశమై ఎప్పటికప్పుడు డెసిషన్స్ తీసుకోవలసినవారు. ఎక్జిక్యూటివ్ కమిటీగురించి యీ ప్రొవిజన్ తప్పకుండా వుండాలి.

Sri Pillalamarri Venkateswarlu :— The Government 'may and' అనేది తీసేస్తే సరిపోతుంది. 2/3 మెజారిటితో కాన్సిలు తీసేయవచ్చు, లేకపోతే సింపుల్ మెజారిటీ పెట్టండి.

శ్రీ ఎ. వెంకటరామయ్య :—ఏ మాత్రంకూడ అంగీకరించడానికీ వీలులేదు.

Sri Tenneti Viswanatham :—If in the opinion of the Government the Executive committee is not compent to perform అంటే దీని అర్థం ఏమిటి ? అంత వైడ్‌గా వ్రాస్తే it is a lawless law అవుతుంది. లా పాస్ చేస్తున్నప్పుడు వైడ్ డిస్క్రెషనరీ పవర్స్ లేకపోతే ఎట్లా ? Wilfully refuses to obey the direcions of the Government అనో, ఏదో వ్రాస్తే అర్థంవుంటుంది. గవర్నమెంటు అంటే డైరెక్టరు ఆఫీసు అన్నమాట.

శ్రీ ఎ. వెంకటరామయ్య :—లా డిపార్ట్ మెంటువారు జాగ్రత్తగా ఆలోచించారు. చక్కగా వుందనే భావించారు.

Sri Tenneti Viswanatham :—Is not competent to perform అనేదానికి wide discretion కాబట్టి లా డిపార్ట్‌మెంటువారి ఆలోచన చాలదు. మనం యిక్కడ ఆలోచించాలి.

Mr. Deputy Speaker :—The question is :

In sub-clause (1) of clause 61 delete the words 'may and'

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is ;

"In sub-clause (1) of clause 61 for the words 'votes of not less than two-thirds of the strength, substitute the words 'simple majority vote'

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"Delete the proviso to sub clause (1) of clause 61,"

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

In sub-clause (2) for the words 'one year' substitute the words 'two years'

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"Delete clause 61"

The amendment was negatived.

Mr. Depnty Speaker :—The question is :

"That clause 61 do stand part of the Bill"

The motion was declared to have been adopted.

Sri Pillalamarri Venkateswarlu pressed for a division.

The House divided:

Ayes : 52; Noes : 22 : Neutrals :Nil

The motion was adopted.

Clause 61 was added to the Bill.

CLAUSE 62

Sri A. Sarveswar Rao :—I beg to move:

1. In sub clause (1) of clause 62 for the words : 'two years' substitute the words 'six months'.
2. Delete sub-clause (2) of clause 62.

Mr. Deputy Speaker :—Amendments moved.

Sri P. Rajagopal Naidu :—I beg to move :

"Delete clause 62"

Mr. Deputy Speaker :—Amendment moved.

Sri Tenneti Viswanatham :—I beg to move :

"Delete clause 62"

Mr. Deputy Speaker :—Amendment moved.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ఇంతవరకు కవున్సిలు తీర్మానాన్ని, చైర్మన్‌ను ఎక్జిక్యూటివ్ కమిటీని చిత్రవధ చేయడం జరిగింది. ఇక కవున్సిలు వంతు వచ్చింది. ఎక్జిక్యూటివ్‌కు చాలా అధికారాలు ఉంటాయి కాబట్టి ప్రమాదకరమైన పరిస్థితి వస్తుంది కాబట్టి కఠినంగా ఉండాలని కవున్సిలు అధికారాలు విషయాలు ఆలోచించవచ్చునని అన్నారు. కవున్సిలు మంచిదో చెడ్డదో తీసివేసే అధికారం ఎన్నుకున్నవారికే వదలి పెడితే మంచిది. బాగా పరిపాలన చేస్తారని నమ్మిన తరువాత బాగాలేక పోతే వాళ్ళే తీసివేస్తారు. తీసివేసే అధికారం ప్రభుత్వం చేతులలో పెట్టుకోవడం మంచిది కాదు. లా డిపార్ట్‌మెంటు చెప్పింది అన్నారు. లా డిపార్ట్‌మెంటు కొమ్ములలో నుంచి పుట్టిన లాకమీషన్ ఇంత అధికారం పుచ్చుకోవడం మంచిదికాదని చెప్పింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. Whether this Bill is a Bill for democratic rights or a slaughter house for democracy. ఈ అమెండు మెండు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—శ్రీ లిమ్మారెడ్డిగారు ఒకసారి చెప్పారు. అపాజిషన్‌లో ఉండగా పవర్ వద్దని చెబుతారు. పులి రక్తం చవిచూడనంతవరకు ఫరవాలేదు. చవిచూచిన తరువాత ఇంకా రక్తంకావాలి, ఇంకా రక్తంకావాలి. అంటుంది అని అన్నారు. ఆ మాటలు అప్పుడు అర్థంకాలేదు, ఇప్పుడు అర్థం అవుతున్నాయి. చెవులు, కళ్ళు అన్నా కొరికివేసి చివరకు గుండెనే పట్టుకున్నారు. విశ్వనాధంగారు ఇంతకుముందు చెప్పారు. The council is not competent to perform అని మొదటనే చెప్పారు. 2/3 మెజార్టి ఉంటేనే కాని చైర్మన్‌ను తీయడానికి వీలులేదు అన్నారు. చైర్మన్‌కు మెజార్టీ ఉండదు; function చేయడానికి వీలుండదు. మనం సృష్టించిన శాసనమే ఇంతటి చిక్కులను తెస్తోంది. ఇక కవున్సిలును రద్దు చేస్తే మరల ఎన్నికలు జరుపుకోవచ్చుననే మిష తప్పమరొకటి కనబడడం లేదు. దీనిని సవరించాలని కోరుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అధ్యక్షా, ఇదిచాలా ముఖ్యమైన క్లాజు. ఇదంతా చూస్తుంటే మనం చేస్తున్నది మునిసిపాలిటీల బిల్లా, లేక పొలిటికల్ బిల్లా అనే అనుమానం వస్తోంది. నిన్నటినుంచి చూస్తున్నాను. ఈ వేళవచ్చింది మునిసిపాలిటీలతో సంబంధ మైనదికాదు. కేవలం పొలిటికల్ పవర్ తొక్కుడు తున్నది. పొలిటికల్ పవర్ పడగొట్టి నిర్ణయీసి చేతులలో ఉంచుకోడానికి వ్రాసినది. జనరల్ డిస్కషన్‌లో మంత్రిగారిని అడిగాను. ఈ సెక్షన్ కింద వచ్చిన అధికారం దుర్వినియోగం చేయడానికిఅవకాశం ఉంటుంది.

ఈ మధ్య ఎన్ని మునిసిపాలిటీలు సూపర్ సీడ్ చేశారు, ఎందుకు చేసారు, స్టేటుమెంటు ఇస్తారా అని అడిగాను. మంత్రిగారు తప్పకుండా ఇస్తామన్నారు.

శ్రీ ఎ. వెంకట్రామయ్య :—జనరల్ గా చెబుతానన్నాను. నా reply చెప్పాను. అప్పుడు వారు లేక పోయి ఉండవచ్చును.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—నేను అడిగింది అదికాదు, ఒక స్టేటుమెంటు వేసి ఎప్పుడు సూపర్ సీడ్ చేశారు, ఏ reasons వల్ల సూపర్ సీడ్ చేశారు. చెప్పమని అడిగాను. మేముకూడా ఎక్కువకాలం తీసుకోము. బిల్లు తొందరగా $5\frac{1}{2}$ గంటలకు అయేట్లు cooperate చేస్తాము. మేము చెప్పింది మీరు వినాలని మనవి చేస్తున్నాను. దానిపై దీర్ఘమైన చర్య తీసుకోవాలి. ఈ సెక్షన్ ఆయువుపట్టు. ఒకమునిసిపల్ కవున్సిలు రెసొల్మేన్ కు మెజార్టీ పోయింది. ఛైర్మేన్ ఇక్కడ రూలింగ్ పార్టీ తాలూకు మనిషి నా మునిసిపాలిటీని రద్దుచేయ వలసిందని సైర్మేన్ గవర్న మెంటుకు ఉత్తరం వ్రాసాడు, తమ గ్రూపుతాలూకు మనిషి అక్కడ ఉండడంవల్ల opponents కు ఛైర్మేన్ పిఓ పోతుంది కాబట్టి ఉత్తరం వ్రాసి రద్దు చేసారు. Ordinary formalities పూర్తి చేసారు అనుకోండి. Show cause notice ఇచ్చారు. జవాబు వ్రాయించారు. worthless municipality అన్నారు. opponents చేతులలోనికి పవర్ పోకుండా ఉంటేచాలును, నన్ను worthless అన్నా ఫరవాలేదు. అని వ్రాయిస్తే సూపర్ సీడ్ చేసారు. తరువాత $1\frac{1}{2}$ సంవత్సరాలు స్పెషల్ ఆఫీసరు చేతుల్లో పెట్టారు. ఎలక్షన్లు అయినాయి. మరల ఆయనే సైర్మేన్ అయినాడు, సైర్మేన్ అయినాకాని మెజార్టీ లేదు. Maintain చేయడానికి శక్తిలేదు. ఆయనను తీసివేయడానికి వారికి శక్తిలేదు. మరల deadlock. మరల ఉత్తరం రద్దు చేయవలసిందని వ్రాశారు. ఇవన్నీ ఇదివరకు తెలిసినవికావు, కొంచెంగా తెలిసినవి, ఇప్పుడుసమగ్రంగా చెబుతున్నాను, అక్కడ ఈపార్టీ తాలూకు మనిషి అధికారంలో వుంటే అతనేఅధికారంలోవుండాలి, మరొకరు పదవిలోనికి వెళ్ళకూడదు. అనే తత్వానికి manipulation జరపడానికి అవకాశం వచ్చింది ఈ సెక్షన్ వల్లనే. ఇటువంటి వాటికి మంత్రిగారిపై కూడా పూర్తి బాధ్యతనేను పెట్టను. Political pressures వచ్చినపుడు మంత్రి అయినవారుకూడా వ్యక్తిగతంగా కేవలం తన అభిప్రాయ ప్రకారం పోవడం democratic pressures లో చాలా కష్టం. ఏమి మాట్లాడినా అందుచేత వ్యక్తిగతంగా తీసుకోవద్దని మనవి చేస్తున్నాను.

ఆటువంటి అవకాశాలు వస్తున్నాయి. మరొకటి వేయండి. ఒక మ్యూనిసిపాలిటీలో ఒకరు ఛైర్మనుగా ఉన్నారు. ఆ ఛైర్మనుగా వున్నటువంటి వారు రూలింగ్ పార్టీవారు. ఆక్కడ రెండు బై ఎలక్షన్లు వచ్చాయి, ఆ రెండింటిలోనూ ప్రజాపార్టీ తరపున నిలుచున్నటువంటి candidates గెలిచారు. గెలిస్తే ఛైర్మనుకి

మెజారిటీ పోతుంది. అందుచేత ఏ మయినా వెంటనే ఆ మునిసిపాలిటీని రద్దు చేశారు. డెమాక్రసీ స్లో చేయడానికి వీలులేని పరిస్థితిలో ఎవరో ప్రోద్బలం చేశారు. డెమాక్రాటిక్ ప్రొసెస్ యొక్క లక్షణం చెబుతున్నాను. ఒకరు వెళ్ళుతారు. వెళ్ళి ఈ మ్యునిసిపాలిటీవారు నేను ఎం. ఎల్. సి. ఎలక్షనుకి నిలబడినప్పుడు కేవలం వ్యతిరేకంగా ఉన్నారు. ఈ జిల్లాలో కాంగ్రెసు పలుకుబడి ఉన్నచోట ఒక ప్రజాపార్టీ pocket వచ్చింది. ఇందులో వాళ్ళను ఉంచడం న్యాయం కాదని ఇది కనిపెట్టారు. దానికి మరొక నోటీసు యిచ్చారు. పంచాయతి క్రింద convert చేస్తాం అన్నారు. సూపర్ సీడు చేసి మళ్ళీ ఎలక్షను పెడితే opponents ఎక్కువ వస్తారేమోనని భయం. ఎవరి ప్రోద్బలంవల్ల ఇదంతా జరుగుతుంది ? ఎవరి ప్రోద్బలంవల్ల జరిగినప్పటికీ అటువంటి అవకాశాలు యిచ్చే సెక్షను లేకపోతే మన దగ్గరకు మన మిత్రులు వచ్చి ఆ మునిసిపాలిటీ ఏరియాలో వ్యతిరేకులను ఎలాగైనా అణగ ద్రొక్కాలి. నువ్వు పనరుని దుర్వినియోగం చేయాలని చెప్పరు. అవకాశం చేసుకుని చెబుతున్నారు. చెబుతూంటే యిదివరకు కలలో లేనిది నోటీసు యిచ్చారు. నిన్ను పంచాయితీ క్రిందకు మారుస్తాం అని పేరు గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. మంత్రిగారు పేరు మెన్షను చేసి ముఖ్యులు కొంతమంది చెప్పారు. 8 మైళ్ళ దూరంలో ఒక గ్రామాన్ని కలిపితే...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— తమరు ఎక్కువ ఉదాహరణలు యిస్తున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—Full exposure కావాలని ఉదాహరణలు చెబుతున్నాను. నేను మనవిచేసేది నోటీసు యిచ్చారు. ఏది దూరంగా ఉందో ఆ గ్రామం సంగతి కనుక్కుని, నేనుకూడా పదిమాట్లు వెళ్ళే గ్రామం అది. ఆ పైగ్రామం తీసుకువచ్చి కలిపి మునిసిపాలిటీక్రింద మార్చలేదు. ఆ గ్రామం దాని రివిన్యూ హోబ్లెటు కలిపి చేసినటువంటిది. ఆ రివిన్యూ హోబ్లెటుకి దీనికి మధ్య మూడు ఫర్లాంగులు ఇండ్లు లేవు. ఆ రోజు మంత్రిగారు ఎవరో తప్పు భోగట్టా చెబితే మొన్న స్పీచిలో దూరంగా 3 మైళ్ళు, 2 మైళ్ళ దూరంలో ఉన్నవి కలిసిపోయినటువంటివి నాకు ముఖ్యులు కొంతమంది చెప్పారని అన్నారు. మంత్రిగారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఒకమారు అక్కడికి వెళ్ళి చూడండి, decision తీసుకోక పూర్వం. ఇది అన్యాయం. పంచాయితీక్రింద మారితే ఏమయినది ? పంచాయితీ క్రింద మారితే నాసమితిక్రిందకు వస్తుంది. నా చేతిక్రిందకు వస్తుంది, మునిసిపాలిటీ నా చేతి క్రింద వుండదు. ఆంధ్రదుచేత మునిసిపాలిటీ పంచాయితీ క్రిందకు మార్చాలి. ఇది ఎక్కడయినా విన్నారా ? ఛాలమ్మది పెద్దలు సభలో ఉన్నారు, ఎక్కడా మునిసిపాలిటీని పంచాయితీ క్రింద convert చేసేటటువంటి నోటీసు లేదు. మంత్రి

గారిని నేను నిందవరచి నిశ్శూరపరచడం లేదు. ఇది ఉండడం వల్ల pressures హెచ్చు అయిపోతాయి. ఈ విషయంలో ఎవరయినా సెల్ఫిష్‌టుటువంటి అవకాశాలు యివ్వకూడదు. ఎందుకంటే కవున్సిలు రద్దుచేయవలసిన అవసరం లేదు. Let democracy play its part. బాగా wilfulగా ఆర్డర్సును disobey చేస్తే అప్పుడు నేను ఇందాక amendment యిచ్చాను. Abuse of power ఉంటే judicial tribunalకి complaint చేసుకుంటే వారు ఏదయినా చేస్తారు. అసలుమునిసిపలు అడ్మినిస్ట్రేషనుకి ఆయువు పట్టయిన సెక్షను ఇది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సెలెక్ట్ కమిటీలో చర్చ అయినది. రీజినల్ కమిటీలో చర్చ అయినది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :—రీజినల్ కమిటీలో చర్చ జరుగలేదు. చదవటంతోనే సరిపోయింది.

శ్రీ లెన్నేటి విశ్వనాధం :—ఇప్పుడున్న మంత్రిగారిని నిశ్శూర్య పరచడానికి నా ఉద్దేశం కాదు. అటువంటి అవకాశాలు వచ్చే సెక్షన్‌ను ఉంచుకోవద్దు అని ఈ బాధలుతనమీద పెట్టుకోవద్దని మనవి చేస్తున్నాను. మొట్ట మొదట ఎంతో మంచి పేరుతో మినిస్టరు అయిన రాజా రామారాయణంగారు మదరాసులో లోకల్ అడ్మినిస్ట్రేషన్ చేతిలో పెట్టుకొన్నతరువాత చాలా బాధ పడ్డారు. Sir A. P. Patro అనే ఉద్దండుడు వచ్చాడు, అతను మొదటి సంవత్సరం చాలాగొప్ప అనుకున్న తరువాత ఈ అడ్మినిస్ట్రేషను వచ్చేసరికి అందులో డెబ్బ తిన్నారు. అలాగే మునుస్వామి నాయుడుగారుకూడా డెబ్బతిన్నారు. బొబ్బిలి రాజావారుకూడా. చేతిలో కష్టం అయేటటువంటిది, ప్రెషర్సు మీదకు లెచ్చేటటువంటిది, అధికార దుర్వినియోగానికి అవకాశం యిచ్చేటటువంటిది ఈ సెక్షను ఎందుకు ఉంచాలి. డెమాక్రసీకి విరుద్ధము. ఇదేకాదు. రిజల్యూషన్సు కేన్సిల్ చేస్తారు. పెట్టుకున్న పర్మిషన్ ఆఫ్ లైసెన్సు కేన్సిల్ చేస్తారు. ఎగ్జిక్యూటివు కమిటీ నాశనం చేస్తారు. చైర్మన్‌ను పంపించేస్తారు. వైస్ చైర్మనుని క్రిందికి పంపించేస్తారు. అంతా అయిపోయిన తరువాత కవున్సిలులోకి పంపించేస్తారు. ఇన్ని అధికారాలు గవర్నమెంటుకి ఎందుకు ? ఒకమారు జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయం. అయితే ఒకమాట చెప్పాలి. మంత్రిగారు నిష్కళ్మషమైన వారు. మీరు చెప్పేది చెబుతూ ఉండండి మా ఫని మాది అంటారు. కొంచెం దీర్ఘంగా ఆలోచించి ఈ కాసవం అన్నది ఈ రోజుకేగాక ఇటుపైన వచ్చేవారందరికి చేస్తున్నాం. దుర్వినియోగం చేసే అవకాశాలు ఎన్ని తగ్గించగలిగితే అంత మంచిది. సంపూర్ణంగా human factorగా ఉంటుంది, రాగము ద్వేషము ఉంటుంది. రాగద్వేషాలు హెచ్చుయిపోయి అధికారం దుర్వినియోగము అయిపోయిన కాకినీడ భక్తిచేకతకు సైనవాతి అంగడ్రొక్క

డానికి అవకాశం యిచ్చే సెక్షను పెట్టడం రాజనీతి ధర్మం కాదని మనవి చేస్తున్నాను. వ్యక్తిగతంగా తీసుకోవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—విశ్వనాథంగారు చెప్పిన పాయింటుపైన ఏకీభవిస్తున్నాను. అధికారం చేతిలో పెట్టుకుంటే దుర్వినియోగ పరచడానికి అవకాశం ఉంటుంది. మిత్రులు ఒత్తిడ తీసుకువచ్చి misuse చేసుకొనడానికి అవకాశం కల్పిస్తారు. ఆ contingency కొరకు ఉద్దేశపూర్వకంగా సెక్షను పెట్టుకున్నారని నా అభిప్రాయం. Contingency రావడం సహజం.

(Mr. Speaker in the Chair.)

అది వచ్చినప్పుడు సెక్షను 62 ప్రకారంగా కవున్సిలును రద్దు చేసేఅధికారం Integration పేరుతో. ఉంచుకున్నారు, ఇదివరకు మా దగ్గర చైర్మను వైస్ చైర్మనును రిమూవ్ చేసే అధికారం కొజిస్లేచరు యివ్వలేదు. ఆ ఉద్దేశం గవర్నమెంటుకి ఆనాడు లేదు, Integration అనే పేరుతో కవున్సిలు, చైర్మను, వైస్ చైర్మను, రిజల్యూషను అన్నీ పోయే ప్రమాదం ఈ బిల్లువల్ల వస్తుంది. ఇదిమాత్రం ఇంటిగ్రేషను కాదు. ఇదివరకులేని క్రొత్త ప్రొవిజన్సు, క్రొత్త అధికారాలను ప్రభుత్వానికిచ్చే బిల్లు Integrated Bill అనిపించదు. ఇది ఒకటి. రెండవది ఇందులో సూపర్‌సీడు చేసిన dissolve చేసిన రెండు సంవత్సరాలవరకు కాలపరిమితి యిచ్చారు. ఒక వేళ మళ్ళీ రీజన్సు ఉంటే గవర్నమెంటు ఇంకో ఆరునెలలవరకు పొడిగించవచ్చును అని అధికారం తీసుకోవడం జరిగింది. Section 59 ప్రకారం ఏదయినా direction యిస్తే కవున్సిలు ఆ డైరెక్షను పాటించకపోతే నోటీసుకూడా యివ్వకుండా రీజన్సు చెప్పకుండా రద్దుచేసే అధికారం పెట్టుకోవడం జరిగింది. ఇంత తీవ్రమైన అధికారాలు ఇంత concentration of power గవర్నమెంటు ఎందుకు పెట్టుకుందో ఇది ఉద్దేశ పూర్వకంగా పెట్టుకుందని అంటే తప్ప ఏమిటో అర్థం కావడం లేదు. Provided where the council has disobeyed an order issued under Section 59.—59లో అన్ని అధికారాలు పెట్టుకున్నారు. రిజల్యూషను తీసివేయవచ్చు. కాని, The Government shall not be bound to follow the procedure laid down on the sub-section. కనీసం show cause notice లేదు. వివరణకు లేదు. ఇంత విస్తృతమైన అధికారాలు ప్రభుత్వం తమ చేతిలో పెట్టుకోవడం న్యాయం కాదు. సరే ఎలాగూ పాసు చేసుకుంటారు. మెజారిటీ ఉంది. ఎంత చెప్పినా సరే ఆరణ్య రోదనం పరిస్థితి తయ్యారైంది. Two yearsను తగ్గించడానికి అవకాశం ఉందేమో చూడండి. దానిని re-consider చేయండి. Section 59 ప్రకారంగా

చెబుతూ రీజన్సులేకుండా రద్దుచేసే అధికారాలు పెట్టుకోవడం మంచిది కాదు. ఇప్పటికైనా దానిని వదులుకుంటూ delete చేస్తే మంచిదని చెబుతున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, జనరల్ డిబేటు సందర్భములో మంత్రిగారు చెబుతూ కౌన్సిల్‌కి, అధ్యక్షులకు చాల విపరీతమైన పవర్సు ఇచ్చామని, సభ్యులు ఏమీ లేదని అంటారు ఏమిటి అని అన్నారు. ఈ క్లాజు 62 గుర్తుపెట్టుకొంటే ఏమి ఇచ్చాము. ఏమి తీసుకొంటున్నాము స్పష్టంగా అర్థమవుతుంది. ఇస్తి నమ్మా వాయనము అనేమాదిరి కుడిచేతితో ఇచ్చి ఎడమచేతితో పుచ్చుకొన్నట్లుగా, మొత్తము పవర్సు ఇచ్చామని అంటూ ఒక్క కలము పోటుతో ప్రజాస్వామ్యము ఖూనీచేసే రకముగా ఇంత దారుణమైన సెక్షను, ప్రభుత్వానికి పవరు వుండవలసిన అవసరము లేదు. ఇక్కడున్న వారందరము ఏదో ఒక రూపములో local administrationలో భాధ్యత తీసుకొని పని చేసినవారే. బ్రిటిష్ గవర్నమెంటు రోజులలో ఈ సెక్షనుకు, ఇప్పటికి అణుమాత్రము తేడా వుందా ? అంతకంటె పకడ్బందీగా పవర్సును పెట్టుకొన్నామా అన్నప్పుడు అప్పటికంటె ఇప్పుడు ఎక్కువ పవర్సును పెట్టుకొన్నాము అనే అర్థము అవుతుంది. డెమొక్రసీ గురించి ఎన్నిగంటలు ఎన్ని ఉపన్యాసాలు చెప్పినప్పటికి, రేడియో ఉపన్యాసాలు యిచ్చినప్పటికి facts వచ్చేటప్పటికి డెమక్రసీపైన మనకు నమ్మకముందా లేదా అంటే ఈ బిల్లులోని ఈ సెక్షను చదివితే అర్థమవుతుంది. విశ్వనాథంగారు అనేక ఉదాహరణలు చెప్పారు. మెజారిటీ పార్టీవారి పార్టీకాకపోతే, ప్రతిపక్షము చేతుల్లో వుంటే... సామగ్లకోటలో రద్దు చేసిన సంఘటన వారిదృష్టికి ఒక సందర్భములో తీసుకొని వచ్చాము. [దాక్షారామంలో రద్దుచేసిన సంఘటన వారిదృష్టికి తీసుకొనిరావడము జరిగింది. మెజారిటీ పక్షమేకాదు. వారిలో వారికి అభిప్రాయ భేదాలుంటే వారి గ్రూపు అయినప్పటికి భీమవరం మునిసిపాలిటీని రద్దుచేయడము వారిదృష్టికి తీసుకొని వచ్చాము. ఈ చట్టములోని ఈ సెక్షన్సువల్ల ప్రతిపక్షాలను అణిచేదానికి వారిలోవారు దెబ్బలాడుకొనడము కోసము, dissolve చేయడము కోసం ఉపయోగ పడుతున్నది. ఏ విధముగాను ప్రజాస్వామిక వాతావరణమునకు ఈ చట్టము ప్రయోజనము కల్గించదు. కాబట్టి దీనిని తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, జైలుకు వెళ్ళినతరువాత ఒకపని చేస్తారు. వారు ఊరి తీయబోయే క్రిందటిరోజున prisionersని పిలిచి మీకు ఏమి కావాలో చెప్పమంటారు. వారు హల్వా కావాలి, ఇది కావాలి, అది కావాలి అంటారు. ఎందుకు ఇవి అంటే ఆ రోజున తింటే తెల్లవారుఝామున ఊరి తీస్తాము అని. ఇప్పుడు చేస్తున్న పనిగూడ డెమాక్రసీకోసం అని, కౌన్సిల్‌కి కావలసిన స్వతంత్రము ఇచ్చాము అని అన్నారు. ఇచ్చి ఏమిచేస్తున్నారు అంటే మతుసూదు

ఊరి తీసినట్లుగానే ఆ అధికారాన్ని ప్రభుత్వము తన చేతులలో పెట్టుకొంటున్నది. ఇది స్వతంత్రము అవుతుందా ? ప్రజాస్వామికము అవుతుందా ? గ్రామ జీవనానికి సహాయము చేసినట్లు అవుతుందా ? గొంతు నులిమినట్లు అవుతుందా అని అడుగుతున్నాను. జాతీయ ఉద్యమాలలో జిల్లాబోర్డులను supersede చేసినపుడు ఎంత oppose చేశామో జ్ఞాపకము చేసుకొంటే చరిత్రను మరచిపోతున్నామా అని అడుగుతున్నాను. అయితే ఒకటి చెప్పవచ్చు. ఆరోజున కాంగ్రెసుపార్టీ రాజ్య ఉద్యమముగా వుంది. దాని తరపున అడిగామనుకున ఇవాళ కాంగ్రెసు పార్టీ అధికారానికి వచ్చిందికనుక ప్రజాస్వామికము దానితో వమ్ము అయినదని చెప్పివుంటే, మేమే వుండాలి, మాదే ప్రజాస్వామికము, మాదే రాజ్యము అనే పద్ధతా ? ఇది న్యాయము కాదు. నెహ్రూగారుకూడ అపోజిషన్ వుంటే దానికి కావలసిన గౌరవము ఇచ్చారు. పాయింటువుంటే oppose చేశారు. తనపార్టీని బలపరచుకొనేదానికి ప్రయత్నము చేశారుకాని అసలు ప్రజా స్వామికాన్ని హతము చేయడానికి ప్రయత్నము చేయలేదు. వెంకట్రామయ్యగారు మునిసిపల్ చైర్మనుగా వుండగా ఎన్ని బాధలు పడ్డారు పైనుంచి వత్తిడి చేసినపుడు. డాక్టరు చలపతిరావుగారు మునిపిపల్ చైర్మనుగా వుండగా గవర్నమెంటు ఏ పూటకు ఆ పూట ఆర్డర్సు ఇస్తూ వుంటే ఇది ఏమిటి అని ఎంత బాధ పడ్డారో అని అడుగుతున్నాను. నాచు వెంకట్రామయ్యగారు భీమవరము మునిసిపాలిటీకి చైర్మన్‌గా ఉండగా supersede చేస్తామని అంటే ఎన్ని ఇబ్బందులు పడ్డారో వారందరు మరచిపోయారా ? జాతీయ ఉద్యమాలలోచేసిన ప్రతి పని మరచిపోయారా ? ఇది న్యాయము కాదు. ఈ బిల్లుయొక్క ప్రయోజనమును వమ్ముచేస్తున్నారు. ప్రభుత్వానికే సర్వాధికారము వుండాలంటే వారి యిష్టము వచ్చినపుడు ఎప్పుడు పడితే అప్పుడు వారు చేసేది మునిసిపాలిటీ బిల్లు అని చెప్పమనండి చేతనయితే ఓటు చేస్తాము, లేకపోతే vote down చేస్తాము అంతటితో పోతుంది.

